తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

మంగళవారం డిసెంబర్ 30 2025 | సంపుటి :03 | సంచిక :179 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



## బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

బంగ్లాదేశ్ చొరబాటుదారులు అస్సాంలోనే కాకుండా.. దేశంలో ఎక్కడున్నా పంపించేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. అస్సాంలో నిర్వహించిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ.. పొరుగు దేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. పేజి 2లో

## రూ.3.7కోట్లు కాజేసి..! న్యాయమూర్తి అంటూ ఆన్‌లైన్‌లో విచారించి..



ముంబయి: డిజిటల్ అరెస్ట్.. ఈ మధ్య చాలా మందిని భయపెడుతోన్న తీవ్ర సమస్య ఇది. దీనిపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నప్పటికీ అనేక మంది ఈ తరహా సైబర్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. తాజాగా ముంబయిలోనూ మరో ఘటన వెలుగుచూసింది. డిజిటల్ అరెస్ట్ అంటూ ఓ మహిళను భయపెట్టిన కేటుగాళ్లు.. ఏకంగా సుప్రీంకోర్టు మాజీ సీజేఐ పేరు చెప్పి ఆన్‌లైన్‌లో నకిలీ విచారణ చేపట్టారు. పేజి 2లో

## తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

- ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు
- క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు
- టోకెన్లు ఉన్నవారికే దర్శన భాగ్యం



మిగతాది 2లో



# అధ్యక్షా ఐదు రోజులే.! కృష్ణా జలాలే లక్ష్యంగా అసెంబ్లీ

## తెలంగాణ అసెంబ్లీ.. కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించిన రేవంత్

- పీపీటీకి సిద్ధమైన రాష్ట్ర సర్కారు మంత్రులంతా ఉండాలన్న సీఎం
- కౌంటర్ కు సిద్ధం కావాలని పిలుపు
- పీపీటీకి చాన్స్ ఇవ్వాలన్న బీఆర్ఎస్
- గ్రేటర్ విలీనంపైనా చర్చించే చాన్స్
- 32 అంశాలపై చర్చిద్దామన్న బీజేపీ
- 15 అంశాలపై డిస్కషన్ చేద్దామన్న బీఆర్ఎస్

కృష్ణా జలాల్లో వాటాలు, ఒప్పందాలే లక్ష్యంగా ఈ సారి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి.జనవరి 2 నుంచి 7 వరకు సెషన్ నిర్వహించనున్నట్టు వెల్లడించింది. జనవరి 4న సెషన్ ఉండబోదని తెలుస్తోంది. కృష్ణాలోని 811 టీఎంసీల జలాల్లో ఏపీకి 12 టీఎంసీలు, తెలం గాణకు 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి మన రాష్ట్రానికి మరణశాసనం రాసింది బీఆర్ఎ స్ సర్కారు అని, అప్పటి సీఎం కేసీఆర్, నీళ్ల మంత్రి హరీశ్ అని ప్రభుత్వం ఆరోపిస్తోంది. బీఆర్ఎస్ మాత్రం పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 45 టీఎంసీలు చాలని కేంద్రాని కి లేఖ రాసిందని అంటోంది. 90 టీఎంసీల సాధన కోసం పనిచేయాలని డిమాండ్ చేస్తోంది. జలద్రోహం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని ఆరోపిస్తోంది. ఈ అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం అసెంబ్లీని సమావేశ పర్చింది.

మిగతాద్ది 2 లో

## విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా తొలి మహిళా ఐఏఎస్ నియామకం



మిగతాది 2లో

# ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు..

## ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..



అమరావతి: క్యాబినెట్‌లో 24 అంశాలను చర్చించి ఆమోదం తెలిపినట్లు ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని వెల్లడించారు. సాంఘిక సంక్షేమ శాఖలో రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆమోదించామన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. పేజి 2లో

# ఎలమంచిలి వద్ద ప్రమాదంతో పలు రైళ్లు ఆలస్యం..

## హెల్ప్‌లైన్ నంబర్లివే..



విశాఖపట్నం: అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), పేజి 2లో

## బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు: మంత్రి పొన్నం



హైదరాబాద్: బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. పేజి 2లో

## ఉద్యోగుల గురించి హరీశ్‌రావు వ్యాఖ్యలు విడ్డూరం: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలపై మాజీ మంత్రి హరీశ్‌రావు శాసనసభలో మాట్లాడారు. మొత్తం ఆరు డీఏలు పెండింగ్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని కోరారు. పింఛన్ బకాయిలు రావట్లేదని 39 మంది విశ్రాంత ఉద్యోగులు మరణించారని హరీశ్‌రావు అన్నారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉద్యోగుల గురించి హరీశ్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. సభ్యుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

## వెంటనే మున్సిపల్ ఎన్నికలు -రేవంత్ దూకుడు !



పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసిన తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలపై దృష్టి పెట్టింది. గ్రేటర్ హైదరాబాద్ పాలకవర్గం ముగిసిపోయే నాటికి మొత్తం ఇతర మున్సిపల్ సహా..గ్రేటర్ పాలక వర్గానికీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. ఆలస్యమయ్యే కొద్దీ సమస్యలు వస్తాయని.. నిర్వహించేయాలని నిర్ణయానికి వచ్చినట్లుగా కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే అన్ని మున్సిపాల్టీల్లోని కాంగ్రెస్ నేతలకు..ఎన్నికలకు సిద్ధం కావాలని సమాచారం వెళ్లినట్లుగా చెబుతున్నారు.

### మున్సిపాలిటీ కార్యవర్గాల పదవి కాలం ముగిసి ఏడాది

మున్సిపాలిటీల కార్యవర్గాల పదవి కాలం ముగిసి ఏడాది అవుతోంది. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. ఫిబ్రవరి వరకూ గ్రేటర్ హైదరాబాద్ పాలకవర్గం గడువు ఉంటుంది. చట్టబద్ధంగా గడువు ముగిసేలోపే ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ పరిపాలనాపరమైన కారణాల వల్ల నిర్ణయం తీసుకోలేదు. బీసీ రిజర్వేషన్ల అంశంతో ప్రభుత్వం రాజకీయం చేయడంతో.. ఎన్నికల నిర్వహణ పెండింగ్ పడిపోయింది. ఆ అంశం తేలే అవకాశం లేకపోవడంతో కోర్టు ఉత్తర్వుల ప్రకారం పంచాయతీ ఎన్నికలునిర్వహించారు. ఇప్పుడు అదే పద్ధతిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు.

### గతంలో అధికార బీఆర్ఎస్ స్వీప్

తెలంగాణ రాష్ట్రంలో గత మున్సిపల్ ఎన్నికలు జనవరి 2020లో జరిగాయి. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 120 మున్సిపాలిటీలు , 9 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అప్పటి అధికార పార్టీ అయిన భారత్ రాష్ట్ర సమితి క్లీన్ స్వీప్ చేస్తూ దాదాపు 109 మున్సిపాలిటీలను, మొత్తం 9 కార్పొరేషన్లను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. కాంగ్రెస్, బిజెపి , ఎంఐఎం పార్టీలు స్వల్పంగా మున్సిపాలిటీలను దక్కించుకోగలిగాయి. కాంగ్రెస్ పార్టీ 4 మున్సిపాలిటీల్లో మాత్రమే విజయం సాధించింది. బిజెపి ఆమనగల్ , తుక్కుగూడ వంటి 2 మున్సిపాలిటీల్లో జెండా పాతగా, ఎంఐఎం భైంసా , జల్పల్లి మున్సిపాలిటీలను గెలుచుకుంది. 2020లో కొలువుదీరిన ఈ మున్సిపల్ పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం జనవరి 2025 నాటికి ముగియనుంది.

### ఇప్పుడు కాంగ్రెస్ వంతు

ఇప్పుడు అధికారంలో కాంగ్రెస్ ఉంది. సర్పంచ్ ఎన్నికల్లో మంచి ప్రభావం చూపించామని అనుకుంటున్నందున ఇక పట్టణాల్లోనూ కాంగ్రెస్ పార్టీ హవా తగ్గలేదని నిరూపించాలని అనుకుంటున్నారు. అందుకే మున్సిపల్ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో అత్యంత కీలకం కానున్నాయి. ప్రతిపక్ష బిఆర్ఎస్ తన పాత కోటలను కాపాడుకోవాలని ప్రయత్నిస్తోంది. మరోవైపు బిజెపి పట్టణ ప్రాంతాల్లో తనకున్న బలాన్ని ఓట్లుగా మలుచుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇంకా ఆలస్యం చేస్తే సమస్యలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే రేవంత్ ఎన్నికలు నిర్వహించేస్తాని నమ్మకంగా .. ఏర్పాట్లు ప్రారంభించుకున్నారు.

# సంపాదకీయం

## మనువాదం, మగవాదం, మార్కెట్ తత్వం

ఈ మధ్యన ఒక సీనియర్ నటుడు మహిళల వస్త్రాల గురించి, శరీరాల గురించి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతున్నది. తన మాటలపై స్త్రీ స్వాతంత్ర్యవాదులు దాడి చేసినా చేయొచ్చునీ ఆయన ముందే సెటైరు వేశారు. ఆ తర్వాత తను వాడిన రెండు పదాలకు మాత్రం క్షమాపణ చెబుతున్నాననీ, అయితే తన ఉద్దేశం మొత్తం భావం సరైనవేననీ ఇంకా సమర్థించుకున్నారు. అంతేగాక తనపై విమర్శ చేసిన నటీమణి పేరు తీసి మరిన్ని సవాళ్లు విసిరారు. ఆయన ప్రస్తావించిన ఉదాహరణలతో ముడిపడి వున్న మహిళలు ముఖ్యంగా నటీమణులు గట్టిగానే సమాధానమిస్తున్నారు. ఇవన్నీ సంచలనం కోసం కూడా చేస్తుంటారనే వాదనా వుంది. అయితే సరిగ్గా ఈ సమయంలోనే మరికొన్ని పరిణామాలు కూడా దుమారం రేపడం గమనించవచ్చు. ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో 2017లో 13 ఏళ్ల మైనర్ బాలికపై ఘోర అత్యాచారానికి పాల్పడటమే గాక ప్రశ్నించిన ఆమె కుటుంబంపైనా హత్యాకాండకు దిగిన బిజెపి మాజీ ఎంఎల్ఎ కులదీప్ సెంగార్‌పై శిక్షను నిలిపేసి బెయిల్‌పై విడుదల చేశారు. రాజస్థాన్‌లో జాట్ కులస్తులలో ఒక శాఖకు చెందిన వివాహిత మహిళలు మొబైల్ ఫోన్ వినియోగించరాదనీ, చదువుకునే అమ్మాయిలు కూడా చదువులు, పరీక్షలకు మాత్రమే దాన్ని వాడుకోవాలనీ ఒక కులపంచాయితీ హుకుం జారీ చేసింది.

**అసభ్యతల పరంపర**

ఇవి గత రెండు మూడు రోజుల సంగతులు మాత్రమే. కాస్త వెనక్కు వెళితే కొద్ది రోజుల కిందట బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉద్యోగ నియామకం కోసం వచ్చిన యువతి బురఖా లాగారు. ఈ వయసులో మీరు ఇలాంటి బట్టలు వేసుకోవడం సరైందా అని నటిని ప్రశ్నించిన మరో సీనియర్ పాత్రికేయుడు తర్వాత క్షమాపణలు చెప్పారు. ఓ ప్రముఖ బహు భాషా నాయికకూ రాజకీయ నేతకూ సంబంధించి అసభ్య ఆరోపణ చేసిన ఒక రాష్ట్ర మంత్రిణి బాగా ఆలస్యంగా క్షమాపణ చెప్పి బయటపడ్డారు. ఇంకా కొంచెం వెనక్కు వెళితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మాయి పుట్టాలని ఎవరూ కోరుకోరని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వాలంటీర్ల కారణంగా కుటుంబాల్లో మహిళలు అదృశ్యం అవుతున్నారని అప్పట్లో ఆరోపించారు. సినిమా హీరోలు, నటులు వేడుకల్లో ఉపయోగించిన అవాకులు చవాకులు సరేసరి. అమరావతి వేశ్యల రాజధానిగా మారిందని అలాంటి లెక్కలనే ఉటంకిస్తూ ఒక పాత్రికేయుడు కల్లోల కారకులయ్యారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, కీర్తిశేషుడు బికినీలు వేసుకోవద్దని ప్రకటించారు. శాసనసభల్లోనే పెద్ద నేతల భార్యల గురించి వెకిలిగా మాట్లాడిన మంత్రులున్నారు. ఇప్పటికీ భార్యలను, కుటుంబ సభ్యులనూ అనవసరంగా చర్చలోకి తెచ్చే ధోరణులు సాగుతూనే వున్నాయి. కీలక పదవుల్లో వున్న మహిళలనూ అగ్రతారలనూ కూడా అవమానకరంగా మాట్లాడిన ఉదంతాలున్నాయి. ఈ వ్యాఖ్యలు చేసిన వారి నేపథ్యాలూ, ముగింపులూ అన్నీ ఒకే తరహాకు చెందినవి కావనేది నిజమే. ఇలాంటి వివాదాలు జరిగినప్పుడల్లా వ్యక్తులు, సంస్థలు వారివారి రాజకీయాలనూ అభిమాన దురభిమానాలను బట్టి స్పందించడం, వ్యాఖ్యానించడం జరిగిపోతుం టుంది. కానీ వీటి వెనక వున్న ఘోరమైన కుసంస్కారం, మహిళా వివక్ష మరుగు పడిపోతుంటాయి. స్త్రీల శరీరాలతో సహా వారి జీవితాల పైన, నైతికతపైన, అసలు వారి పుట్టుకల పైన వారి పిల్లల పుట్టుకల పైనా ఇష్టానుసారం మాట్లాడ్డం, బాధితులైన వారినే నిందితులుగా కారకులుగా చూపించడం వీటిలో ఉమ్మడి లక్షణం.

**ప్రభుత్వాధినేతల మౌనం**

తాజాగా ఈ నటుడు కూడా తను మాట్లాడిన దాంట్లో కేవలం రెండు పదాలు మాత్రమే పొరబాటనీ మొత్తం భావం మంచిదేననీ ఆయన ఇంకా వాదిస్తున్నారు. నిధి అగర్వాల్ అనే నటి ఒక సినిమా వేడుకకు వెళ్లిన సమయంలో ఒక మూక ఆమె పట్ల అనుచితంగా వ్యవహరించి ఇబ్బంది పెట్టిన కారణంగానే అలా హితబోధ చేశానంటున్నారు (నిధి అగర్వాల్ ఇటీవలనే పవన్ కల్యాణ్ సినిమా 'హరిహర వీరమల్లు'లో నాయికగా నటించారు. ఆమె సినిమాను బాగా ప్రమోట్ చేశారని, ఆమెను చూసి సిగ్గుపడి తనూ ప్రమోషన్‌కు వచ్చానని ఆయన అప్పట్లో చెప్పుకున్నారు. ఇప్పుడు ఆమె పాల్గొన్న వేడుక కూడా గ్లోబల్ స్థాయి కలెక్షన్లు తెచ్చుకున్న ఒక హీరోకు సంబంధించింది.). అయితే 'బాధితులనే నిందితులను చేయడం' అన్న వాక్యంతో ఆమె ఆయనపై స్పందించారు. వస్త్రాలతో నిమిత్తం లేకుండానే అబ్బాయిలతో సహా చిన్నపిల్లలపై అత్యాచారాలు, జంతువులపై హింస ఎందుకు జరుగుతున్నాయని నిలదీశారు. ఇక సవాళ్లకు గురైన నటి అనసూయా భరద్వాజ్‌తో సహా పరిశ్రమలో క్రియాశీలంగా వున్న అనేకమంది దీటైన సమాధానాలు ఇచ్చారు. పైగా ఆయన అరకొర క్షమాపణను అర్జంటుగా ఆమోదించవలసిన అవసరమేమిటని తెలుగు నటీనటుల సంఘమైన 'మా'ను ప్రశ్నించారు. గతంలో నిధిని మెచ్చుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్న కూడా వచ్చింది. మహిళా సంఘాలు శివాజీ మాటలను ఖండించడం తప్ప పాలక కూటమి నుంచి ఎవరూ దీనిపై ఎందుకు మాట్లాడటం లేదు? అలాగే ఇప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రధాన ప్రతిపక్ష నాయకులు తమవారి అసభ్య వ్యాఖ్యల తరుణంలో ఎందుకు మాట్లాడలేదు? మహిళలపై కరుడుగట్టిన ద్వంద్వనీతి, మగవాదం, మనువాదం తప్ప ఇందుకు మరో కారణం లేదు. ఇలాంటి విషయాలపై చర్చ అనవసరమనే వాదన కూడా చాలా తప్పు, అనేక ఖండనలు, నిరసనల తర్వాతనే పరిస్థితి ఇలా వుంది. ఇవీ లేకపోతే మనువాదులు మరెంత దారుణంగా వ్యవహరించేవారో ఊహించడం అసాధ్యం.

**దొందూ దొందే**

మనువాదం, మార్కెట్ వాదం, మగవాదం మహిళలను ఒకేలా చూస్తాయి. కానీ ఒకదాన్ని ఒకదానికి పోటీ నిలిపి మాట్లాడుతూ గందరగోళ పరుస్తుంటాయి.

మరీ ఇలా, మరీ అలా అనే మాటలు ప్రయోగిస్తుంటాయి. ఉదాహరణకు వస్త్ర ధారణనే తీసుకుంటే నీతులన్నీ మహిళలకే ఎందుకు చెప్పడం? దేశ ప్రధాన మంత్రి నగసాధువుకు సాష్టాంగపడినప్పుడు, మహిళలను కూడా సమాజం మోకరిల్లజేసినపడు వీరికి సభ్యత గుర్తుకు రాదే? కుంభమేళాలో నగసాధువులు ప్రదర్శనలే చేసినప్పుడు నోరెత్తరే? ఇవన్నీ మాట్లాడేవారే సినిమాలు తీసినప్పుడు వారిని ఎలా చూపిస్తుంటారు? కనుక రెండు చోట్లా బలవుతున్నది మహిళలే. సామాజిక సమస్యగా చూడవలసిన ఈ అంశాన్ని కేవలం రాజకీయ కళ్లద్దాలతో చూడటం కూడా తప్పే. ఈ మధ్య కేరళలో ఎంఎల్ఎ ఒకరు తప్పుగా మాట్లాడితే ఆ ప్రభుత్వం వెంటనే కేసు పెట్టింది తప్ప వదిలేయలేదని గమనించాలి.

## ఎలమంచిలి వద్ద ప్రమాదంతో
# పలు రైళ్లు ఆలస్యం..

మొదటి పేజీ తరువాయి

విశాఖ-గుంటూరు (17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి.

అనకాపల్లిలో టికెట్ కౌంటర్ వద్ద..

పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

హెల్ప్‌లైన్ ఏర్పాటు

రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎలమంచిలి- 7815909386
అనకాపల్లి- 7569305669
తుని- 7815909479
సామర్లకోట- 7382629990
రాజమహేంద్రవరం- 0883-2420541/43
ఏలూరు- 7569305268
విజయవాడ- 0866-2575167

# ప్రజాభీష్టం మేరకే జిల్లాల్లో మార్పులు..

మొదటి పేజీ తరువాయి

ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు.

**వారి ఫొటోలు ఉండవు: సత్యప్రసాద్**

"గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జనవరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**కేంద్రం నుంచి సంపూర్ణ మద్దతు: సత్యకుమార్**

"ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం ముందుకెళ్తున్నాం. గతంలో జరిగిన విధ్వంసకర చర్యలను సరి చేస్తున్నాం. మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించే దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. మౌలిక వసతుల కోసం దాదాపు రూ. 3 లక్షల కోట్లను ఖర్చు చేస్తున్నాం. కొప్పర్తి, ఓర్వకల్లుకు పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రోడ్డు వెళ్తుంది. కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం అందుతోంది. గత ప్రభుత్వం మాదిరిగా పథకాలకు తమ పేర్లను కాకుండా.. మహనీయుల పేర్లను పెడుతున్నాం. దీనిపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది" అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

**రహదారుల కోసం భారీగా నిధులు: నాదెండ్ల మనోహర్**

"ఈ ఏడాదిలో ప్రభుత్వపరంగా చాలా కార్యక్రమాలను అమలు చేశాం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి దిగ్విజయంగా చేసిన పనులు గురించి చర్చించాం. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. విశాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులను సీఎం చంద్రబాబు నాయకత్వంలో తీసుకొచ్చాం. ఐటీ సేవలను మరింత విస్తృతం చేసి అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశాం. పోలీసు శాఖను బలోపేతం చేశాం. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం" అని మనోహర్ తెలిపారు.

**క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..**

విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు
పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం
మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా
బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు
చేర్పులు, మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి
అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లె
అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు
ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం
రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్ధవటం, ఒంటిమిట్ట మార్పు
ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిర

## విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా తొలి మహిళా ఐఏఎస్ నియామకం

మొదటి పేజీ తరువాయి

విశాఖ: విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా మహిళా ఐఏఎస్ అధికారిణి రోష్ని అపరాంజి కోరాటి (ఐఏఎస్) సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ పోర్టులో ఈ పదవిని చేపట్టిన తొలి మహిళా ఐఏఎస్ అధికారిణి కావడం విశేషం. అస్సాం-మేఘాలయ కేడర్‌కు చెందిన ఆమె తన విద్యాభ్యాసమంతా విశాఖలోనే పూర్తి చేశారు. ఆమె తండ్రి విశాఖపట్నం పోర్టు హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించారు. తండ్రి సేవలు అందించిన సంస్థకు కుమార్తె డిప్యూటీ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.

ఏప్రిల్ 3, 1984లో జన్మించిన రోష్ని.. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్స్‌లో మాస్టర్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. జిల్లా, రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో ఆమెకు విస్తృత పరిపాలనా అనుభవం ఉంది. అస్సాంలోని జోర్హాట్ జిల్లాకు అదనపు ఉప కమిషనర్‌గా, అదే జిల్లాకు కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా సేవలందించారు. విశాఖ పోర్టు అథారిటీకి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా నియమితులవడానికి ముందు డిప్యుటేషన్‌పై విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ (%ఋాజ్జ%)లో జాయింట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా విధులు నిర్వర్తించారు. 2018లో ప్రజా పరిపాలనలో విశిష్ట సేవలకుగాను ప్రధాని అవార్డు సహా అనేక పురస్కారాలు అందుకున్నారు. ప్రవాసుల సమస్యలు వినేందుకు ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గల్ఫ్ వెళ్లే కార్మికుల సమస్యలనూ పరిష్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ ప్రజల ఇబ్బందులను పలువురు సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా.. మంత్రి పొన్నం స్పందించారు.

## బోగస్ ఏజెంట్లను నమ్మి మోసపోవద్దు: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా విదేశాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో నైపుణ్యాలను బట్టి ఉపాధి అవకాశాలు వస్తున్నాయన్నారు. టామ్ కామ్ ద్వారా మాత్రమే విదేశాలకు వెళ్లాలని సూచించిన ఆయన.. ఇందులో శిక్షణ తీసుకొని ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని నిరుద్యోగ యువతకు విజ్ఞప్తి చేశారు. నైపుణ్యం కలిగిన యువతకు గల్ఫ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టామ్‌కామ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# సీఎం రేవంత్ తిట్లు నాకు దీవెనలు: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని న్యాయస్థానంలో పోరాడుతున్నాం.. వారితో మాకేం సంబంధంవారి విషయంలో సీఎం మాటలు విడ్డూరంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల నాటికి, సర్పంచ్ ఎన్నికల నాటికి పరిస్థితులు చాలా మారాయి. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టడం లేదు. ఫైనాన్స్ కమిషన్ నిధుల కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలు అంటున్నారు. ప్రజల్లో ప్రభుత్వ పరిస్థితి బాగోలేదు. కడియం నా గురించి ఏం మాట్లాడతారు? వాస్తవాలు దాచలేరు కదా! పోచారం ఈ వయసులో ఏం సాధించారు? గౌరవం నిలబెట్టుకోవాలి కదా" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ పట్ల గౌరవం ఉంటే చాలు..**

మాజీ సీఎం కేసీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో పలకరించడంపై కేటీఆర్ స్పందించారు. "తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్కరికి గౌరవం ఉంది. ముఖ్యమంత్రి సభలో కేసీఆర్‌ను కలిసేంత సంస్కారం ఉంటే చాలు. ఇదే సంస్కారం బయట మాటల్లో ఉంటే బాగుంటుంది. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకుల వాతావరణం ఉంటే మంచిదే" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# బంగ్లాదేశ్ చొరబాటుదారులు
## ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

అటువంటి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా భావిస్తోందన్నారు. ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోందని ఆరోపించారు.

అస్సాంలో కాంగ్రెస్ ఎన్నోఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అమిత్ షా అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటమే కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపైనా దృష్టి పెట్టారన్నారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో పాగా వేసిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి భాజపాకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో భాజపా ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందాలు చేసుకుందన్నారు.

# న్యాయమూర్తి అంటూ ఆన్‌లైన్‌లో విచారించి..

మొదటి పేజీ తరువాయి

**ఆమె నుంచి రూ.3.7కోట్లు కాజేశారు. వివరాల్లోకి వెళితే..**

ముంబయి లోని అంధేరీ వెస్ట్ ప్రాంతంలో నివాసముంటున్న 68ఏళ్ల మహిళకు ఈ ఏడాది ఆగస్టులో ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఆ తర్వాత నుంచి వరుసగా పోలీసులు, సీబీఐ అధికారులంటూ పలువురు ఆమెకు వాట్సప్, వీడియో కాల్స్ చేశారు. ఆమె ఆధార్‌కార్డును ఉపయోగించి ఓ బ్యాంకు ఖాతా తెరిచినట్లు నిందితులు తెలిపారు. ఆ ఖాతాతో రూ.6కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిపినట్లు చెప్పారు. దీనిపై కేసు నమోదైందంటూ ఓ డిజిటల్ కాపీని పంపించారు. అందులో సీబీఐ లోగో, ఇతరత్రా వివరాలు ఉండటంతో నిజమేనని నమ్మిన బాధితురాలు.. వారు అడిగినట్లుగా తన సొంత బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర ఆస్తుల గురించి చెప్పారు.

**దండకారణ్యంలో మావోయిస్టుల దేవుడు.. ఎవరీ 'మిస్టరీ డాక్టర్'?**

ఈ కేసులో డిజిటల్ అరెస్టు చేశామని నమ్మించిన నిందితులు.. ఆన్‌లైన్‌లో విచారణకు హాజరవ్వాలని బెదిరించారు. కొన్ని రోజుల తర్వాత సుప్రీంకోర్టు మాజీ సీజేఐ పేరుతో ఓ వ్యక్తి ఆమెను విచారించి.. ఈ కేసులో బెయిల్ నిరాకరిస్తున్నట్లు చెప్పాడు. అంతేకాదు.. వెరిఫికేషన్ కోసం తన వద్ద ఉన్న డబ్బంతా సీబీఐకి డిపాజిట్ చేయాలని న్యాయమూర్తిగా నటించిన వ్యక్తి ఆదేశించాడు. బాధితురాలు చేసేదేం లేక.. వారు సూచించిన పలు బ్యాంకు ఖాతాలకు డబ్బు ట్రాన్స్‌ఫర్ చేశారు. అలా ఈ ఏడాది అక్టోబరు వరకు పలు దఫాలుగా దాదాపు రూ.3.71కోట్ల వరకు బదిలీ చేశారు. ఆ మొత్తాన్ని వెరిఫై చేసి తిరిగి అప్పగిస్తామని బాధితురాలిని నమ్మించిన కేటుగాళ్లు.. ఆ తర్వాత కాంటాక్ట్ కట్ చేశారు. దీంతో మోసపోయానని గ్రహించిన ఆ మహిళ పోలీసులను ఆశ్రయించారు.

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఆమె బదిలీ చేసిన డబ్బులో అధిక మొత్తం గుజరాత్‌లోని ఓ వ్యక్తి ఖాతాలో జమ అయినట్లు గుర్తించారు. ఆ వ్యక్తిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణ అసెంబ్లీ.. కేసీఆర్ వద్దకు వెళ్లి పలకరించిన రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఇదే సమయంలో మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ అసెంబ్లీలో సమావేశమయ్యారు. సెషన్ ముగిసే వరకు ఎట్టి పరిస్థితిలోనూ అసెంబ్లీకి గైర్హా జరు కావద్దని సూచించారు. నీటి వాటాల విషయంలో మంత్రులు అందరూ అలర్ట్ ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకొనే పనిలో ఉందన్నారు. ప్రతిప క్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు అందరూ సిద్ధంగా ఉంటాలన్నారు. పాయింట్‌ఆఫ్ ఆర్డర్ ముఖ్యమని, అవకాశం కోసం అందరూ ఎదురు చూడాలని సూచించారు. అడిగే ప్రతి అంశానికీ సమాధానం ఇవ్వాలని అన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా తాము 32 అంశాలపై చర్చించాలని, కనీసం 20 రోజుల పాటు సభ నడపాలని కోరినట్టు జేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చెబుతున్నారు. 15 అంశాలపై చర్చకు బీఏసీలో పట్టుబట్టి నట్టు మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పారు. దీంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో కృష్ణ జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఒక వేళ మంత్రి పీపీటీ ఇస్తే తమకూ చాన్సివ్వాలని బీఆర్ఎ పట్టుబట్టుతోంది. ఇదే క్రమంలో బీజేపీ జీహెచ్ఎంసీ విస్తరణపైనా చర్చించేందుకు సమయం కోరుతోంది. ఏది ఏమైనా ఈ సారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశాలున్నాయి.

# తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

మొదటి పేజీ తరువాయి

శ్రీవారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు.

ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని అధికారులతో అన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. క్యూలైన్లలో ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు, అన్న ప్రసాదం పంపిణీ, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు పురస్కరించుకుని చాలా వరకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునేవిధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు, తాగునీటి సౌకర్యం, క్యూలైన్లకు అనుసంధానంగా అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. చలికాలం కావడంతో క్యూలైన్లలోని అన్న ప్రసాదాల పంపిణీ కేంద్రాల్లో అన్న ప్రసాదాలు చల్లబడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకునే ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులకు తాగునీరు అందించేందుకు అదనంగా మొబైల్ వాటర్ డ్రమ్స్, మూడు మొబైల్ ఫుడ్ వ్యాన్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భక్తుల కోసం టీటీడీ అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించు కునేందుకు వివిధ భాషల్లో సూచిక బోర్డులను కూడా క్యూలైన్లలో మరియు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టీటీడీ క్యూలైన్లలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని తెలియజేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను పురస్కరించుకుని విచ్చేసే భక్తుల రద్దీ దృష్ట్యా డిసెంబర్ 28 నుండి జనవరి 7వ తేది వరకు తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్ లో భక్తులకు ఇచ్చే ఎస్ఎస్‌డీ టోకెన్ల జారీని రద్దు చేయడం జరిగింది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించవలసిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేయడమైనది.

## మంచినీరు మరియు డ్రైనేజ్ సమస్యల పై హెచ్ఎం డబ్ల్యూ ఎస్ మేనేజర్ కి వినతి పత్రం అందించిన





**- ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ ఏ ఎల్ మరియు ఇతరి కాలనీలకు సంబంధించిన మంచినీటి పై మరియు డ్రైనేజీల సమస్యలు ఉన్న వీటిని తక్షణమే ప్రాబ్లం క్లియర్ చేయమని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ కి ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెట్టుగూడ ప్రెసిడెంట్ పి గోపాల్ యాదవ్, సమ్మయ్య గణేష్, ఆదర్శ్ నగర్ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్ యాదవ్, జహీరుద్దీన్ నాగేందర్, ఈశ్వర్ రెడ్డి జయరాం, నరేందర్ వెంకటేష్ మాధవి హరీష్ కాల్ మీ వాసులు పాల్గొనడం జరిగింది

# ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు నిఫ్ట్ స్కాలర్‌షిప్ పరీక్ష

**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 29:**
హైదరాబాద్ లోని దిల్ సుఖ్‌నగర్ మరియు కూకట్‌పల్లిలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్ట్), 2026 విద్యా సంవత్సరం కోసం ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉద్యోగ ఆధారిత డిప్లొమా మరియు పీజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి స్కాలర్‌షిప్ పరీక్షను ప్రకటించింది. ప్రతిభావంతులైన విద్యార్థులు ఫ్యాషన్ పరిశ్రమలో కెరీర్‌ను కొనసాగించేలా ప్రోత్సహించడానికి నిఫ్ట్ వార్షిక చొరవలో భాగంగా, స్కాలర్‌షిప్ పరీక్ష జనవరి 4, 2026న నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా నిఫ్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి కన్నెబోయిన గీతా యాదవ్ మాట్లాడుతూ.. ఫ్యాషన్ పరిశ్రమ వేగవంతమైన మార్పులు మరియు నిరంతర వృద్ధిని చూస్తోందని, దీనివల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఫ్యాషన్ బోటిక్‌లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న జీవనశైలి మరియు యువత మరియు మహిళల్లో ఫ్యాషన్ పట్ల పెరుగుతున్న ఆసక్తి ఈ ధోరణికి కారణమని ఆమె అన్నారు. ప్రతి వేడుకలోనూ దుస్తులు మరియు స్టైలింగ్ సామాజిక స్థితికి చిహ్నంగా ఎక్కువగా చూడబడుతున్నందున, ఫ్యాషన్



రంగం అతిపెద్ద ప్రపంచ పరిశ్రమలలో ఒకటిగా ఉద్భవించిందన్నారు. ఫ్యాషన్ పరిశ్రమ మహిళలకు కార్పొరేట్ రంగంతో పోల్చదగిన అద్భుతమైన స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని ఆమె మరింత హైలైట్ చేశారు. చాలా మంది మహిళలు, ఐటీ మరియు కార్పొరేట్ సంస్థలలో పనిచేస్తున్నప్పుడు, పని - జీవిత సమతుల్య సవాళ్లను ఎదుర్కొంటారు, ఇది ఫ్యాషన్ డిజైనింగ్ వంటి సృజనాత్మక మరియు సౌకర్యవంతమైన కెరీర్ ఎంపికలను ఎంచుకోవడానికి వారిని ప్రేరేపిస్తుంది.

నిఫ్ట్ యొక్క లక్ష్యం మధ్యతరగతి విద్యార్థులను ప్రొఫెషనల్ ఫ్యాషన్ డిజైనర్లుగా పెంచడం, తద్వారా మహిళా సాధికారతకు దోహదపడటం అని శ్రీమతి గీతా యాదవ్ నొక్కి చెప్పారు. ప్రపంచీకరణ ఫ్యాషన్ రంగంలో విస్తారమైన అవకాశాలను తెరిచిందని, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు రెండూ ఉపాధి అవకాశాలను పెంచడానికి నైపుణ్య అభివృద్ధి కోర్సులను ప్రోత్సహిస్తాయని కూడా ఆమె పేర్కొన్నారు.

10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పోస్ట్-గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హతగల అభ్యర్థులు - ముఖ్యంగా యువతులు మరియు ఔత్సాహిక డిజైనర్లు - ఫ్యాషన్ ప్రపంచంలో అవకాశాలను దరఖాస్తు చేసుకోవడానికి మరియు సద్వినియోగం చేసుకోవడానికి ప్రోత్సహించబడ్డారు.

స్కాలర్‌షిప్ పరీక్ష జనవరి 4, 2026న జరుగుతుంది.

మరిన్ని వివరాల కోసం, అభ్యర్థులు awww.nifdindia.in ని సందర్శించవచ్చు లేదా 9030610033 / 9030610055 నంబర్‌లను సంప్రదించవచ్చు.

## మహిళల ఆరోగ్యరక్షణకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
మహిళలను కట్టెల పొయ్యిలకు దూరంగా ఉంచి తద్వారా ఊపిరితిత్తులు,కళ్ళకు ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 (ఉచిత గ్యాస్ కనెక్షన్లు) పంపిణీ కార్యక్రమం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అనపర్తి రజక కమ్యూనిటీ హాల్లో "ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పంపిణీ ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించి మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు,సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), అనపర్తి వర్తక సంఘం అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు,మామిడిశెట్టి శ్రీను, కర్రి వెంకట రామారెడ్డి,మాజీ జెడ్పిటిసి కర్రి శేషారత్నం, సర్పంచ్ గొల్లు హేమ తులసి తదితరులు పాల్గొన్నారు.

## పశువులను పూజించడం పండుగలో అంతర్భాగం: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రంగంపేట):**
భారతీయ సనాతన ధర్మంలో సంక్రాంతి పండుగ అనేది ఒక అత్యద్భుతమైన పండుగని, ముఖ్యంగా రైతులకు సంబంధించిన పండుగే గాక రైతులు పశువులను పూజించడం అనేది సంక్రాంతి పండుగలో అంతర్భాగమని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం రంగంపేట మండలం వడిశలేరు గన్ని వారి తోటలో స్వర్గీయ గన్ని సత్యనారాయణమూర్తి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఏడవ వార్షిక రాష్ట్ర స్థాయి ఎడ్ల బళ్ళ పోటీలో విజేతలకు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిఎస్ఎల్ మెడికల్ కళాశాల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు, ఈస్ట్ జోన్ డిఎస్పి విద్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుద్ధ జీవితం కొనసాగించినప్పుడే పరలోక ప్రాప్తి: మాజీ ఎమ్మెల్యే సత్తి





**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/రంగంపేట):**
పాపాన్ని త్యజించి మనసా,వాచా, కర్మణా పరిశుద్ధ జీవితం కొనసాగించినప్పుడే మానవాళికి పరలోక ప్రాప్తి కలుగుతుందని క్రీస్తు బోధించారని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.

సోమవారం రంగంపేట మండలం మర్రిపూడి అగాపే చర్చ్ ప్రాంగణంలో వైయస్ఆర్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రెవ. మోర్త శ్రవణ్ కుమార్ నేతృత్వంలో జరిగిన మెగా క్రిస్మస్ వేడుకలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని వికాసవంతం చేసిన స్వామి వివేకానంద: భాస్కరేంద్ర సరస్వతి

**తెలుగు వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**
స్వామి వివేకానంద బోధనలు యువతరాన్ని చైతన్య పరుస్తాయని, భారతదేశంలో అత్యంత గౌరవనీయమైన ఆధ్యాత్మిక నాయకుల్లో స్వామి వివేకానంద ఒకరని, స్వామి వివేకానంద హిందూమతం యొక్క లోతైన జ్ఞానం, కాలాతీత బోధనలతో ప్రపంచాన్ని వికాసవంతం చేశారని ఉత్తర కాశీ అద్వైతాశ్రమ ప్రతినిధి స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి మహారాజ్ అన్నారు. సోమవారం అనపర్తి వర్తక సంఘం కళ్యాణమండపంలో జాతీయ యువజన దినోత్సవం, 150 వసంతాల వందేమాతరం వేడుక శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అతిథులు భరతమాత, స్వామి వివేకానంద చిత్రపటాలకు పుష్పాలు సమర్పించి, జ్యోతి



ప్రజ్వలన చేశారు. అనంతరం సూర్య భాస్కరేంద్ర స్వామి మహారాజ్ మాట్లాడుతూ వందేమాతరం గేయం మనందరికీ గర్వకారణంగా నిలిచిందని చెప్పారు.స్వామి వివేకానంద సాహిత్యం పై వివేక పథం పేరిట నిర్వహించిన పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన అనపర్తి మండల పరిధిలోని 20 విద్యాసంస్థలకు చెందిన 60 మంది విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులకు జ్ఞాపిక, స్వామీజీ సాహిత్యం, ప్రశంసా పత్రం అందజేశారు. అనపర్తి మండల పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అనపర్తి ఎస్ ఆర్ జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఏ శర్వాణి,పొలమూరు హైస్కూల్ విద్యార్థిని కళ్యాణి ధనలక్ష్మి, అనపర్తి బాలికల పాఠశాల విద్యార్థిని డి లక్ష్మీ సంజనకు స్వామి వివేకానంద సాహిత్య ప్రతిభా పురస్కారం పేరిట ఒక్కొక్కరికి 1,000 నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రం స్వామీజీ చేతుల మీదుగా అందజేశారు. సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), కొవ్వూరి వివేకానంద రెడ్డి, ఏ ఆనంద స్వరూప్, రామకృష్ణ మిషన్ సభ్యులు దుర్గాప్రసాద్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

**తెలుగు వెలుగు డిసెంబర్ 29**
**- గ్రేటర్ పరిధిలోని మండలాల్లో అక్రిడిటేషన్ల సంఖ్య పెంచాలి**

**ఐ అండ్ పి ఆర్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన టీ యూ డబ్ల్యూ జే (ఐ జే యూ) బృందం**



గ్రేటర్ హైదరాబాద్ పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జీవోలో సవరింపులు చేపట్టాలని కోరుతూ టీ యూ డబ్ల్యూ జే (ఐజేయూ) బృందం సమాచార శాఖ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం సచివాలయం లోని ఐ అండ్ పిఆర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్ ప్రియాంకను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కే శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, హెచ్ యు జె అధ్యక్షులు శిగా శంకర్, మేడ్చల్ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, మేడ్చల్ కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణలు సమస్యను ఆమెకు వివరించారు. గ్రేటర్ పరిధిలోని అర్బన్ మండలాలలో ప్రధాన పత్రికలలో నలుగురు నుంచి ఐదుగురు జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారని ఆమెకు తెలిపారు. నూతన జీవో 252 ద్వారా ఒక పత్రికకు మండలానికి ఒకే అక్రిడిటేషన్ పొందే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన ముగ్గురు నలుగురికి అక్రిడిటేషన్ అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. రూరల్ మండలాలతో కాకుండా అర్బన్ మండలాలను ప్రత్యేకంగా చూడాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఆవేదనలు దృష్టిలో ఉంచుకొని జీవోలో సవరణలు చేసి న్యాయం చేయాలని కోరారు.

**సానుకూలంగా స్పందించిన కమిషనర్**

గ్రేటర్ పరిధిలోని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్య పై పౌర సంబంధాలు అండ్ సమాచార శాఖ కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారు. అర్బన్ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వడం న్యాయ బద్ధమైనదని తెలిపారు. త్వరలోనే మంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీని ఇచ్చారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి ఆరవ మహా పడిపూజ

**- పంజాల భాస్కర్ గౌడ్ గురు స్వామి**

**గజ్వేల్ డిసెంబర్ 29, తెలుగు వెలుగు**
అయ్యప్ప ఆరవ మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు గజ్వేల్ లో స్వగృహం లో పంజాల భాస్కర్ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి వారికి లక్ష పుష్పార్చన మహా హారతి ఇచ్చారు.ఈ సందర్భంగా గురుస్వామి ఆధ్వర్యంలో మొదటగా గణపతి పూజ అనంతరం అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించి భజనలు సంకీర్తనలు మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో స్వగృహం లో మార్మోగింది. ఈ మహాపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టి అయ్యప్ప స్వాములకు వచ్చిన భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పంజాల స్వాతి ,పంజాల హన్సిని కన్నె స్వామి పంజాల అయన్ గౌడ్ కన్నె స్వామి , రావనిల శ్రీనివాస్ గౌడ్ , సిద్దు గౌడ్,సోని,యేశదరన్, చరణ్ తేజ్ ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ స్వామి చెన్న నరేష్ గౌడ్ గురు స్వామి కైరం కొండ స్వామి కత్తి స్వామి శివకుమార్ కన్నె స్వామి కైరం కొండా వెంకట్, బొగ్గుల సురేష్ , దుర్గం గురుస్వామి తదితరులు అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో వెలువెత్తిన ఫిర్యాదులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**



ప్రజావాణిలో మీయాపూర్ మక్త మహబూబ్పేట్ 44 సర్వేనెంబర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అనేక అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయడం జరిగింది కోర్టు నోటీసులతో జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేసిన బిల్డింగులను సీజింగ్ బోర్డులు బెల్టులు తొలగించి నిర్మాణాలు చేపడుతుంటే జిహెచ్ఎంసి అధికారులు వారి దగ్గర మామూళ్లు తీసుకొని వదిలేస్తుండడంతో ఏలాంటి భయం లేకుండా సీజింగ్ బోర్డు తొలగించి యెదేచ్ఛగా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పూర్తి చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నాయకులు టి సంతోష్ రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు . తాము ఎన్ని కంప్లైంట్ ఇచ్చిన కోర్టు ఆర్డర్స్ ఉన్న జిహెచ్ఎంసి అధికారులు వాటన్నింటినీ పక్కనపెట్టి బిల్డర్లకు దాసోహం అంటూ పనిచేయటానికి తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదును బుట్ట దాఖలు చేయకుండా వారందరి పైన క్రిమినల్ చర్య తీసుకుంటారని ఆశిస్తున్నామని. అదేవిధంగా ప్రశాంతి నగర్ లో 96 97 98 సర్వే నెంబర్లతో 100, 101 లో ప్రభుత్వ భూమి ఉందని ఈ భూమి సర్వే నెంబరు కలిపి ప్రశాంత్ నగర్ లేఔట్ చేశారు, ఈ విషయంపై భారత అత్యున్నత న్యాయస్థానం (కోర్టు) లో 30 సంవత్సరాలుగా కేసు పెండింగ్లో ఉందని అలాంటిది ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. ప్రైవేట్ సర్వే నంబర్ పేరుతో అనుమతులు ఇస్తున్నారు. ప్రత్యేక లేఔట్ చేయలేదు ఎక్కడ ప్రైవేట్ ల్యాండ్ ఉందో కూడా తెలియదు అలాంటిది అనుమతులు రాయిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు జరుగుతున్న నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని అధికారులను కోరారు. ఎలాంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను ఆపి అక్రమ నిర్మాణాలలో కొనుక్కునే ప్రజలు మోసపోకుండా చూడాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ సిపి, చందానగర్ సర్కిల్ 21 కమిషనర్, ఏసీపి ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై తక్షణమే స్పందించి సీజింగ్ చేసిన బిల్డింగ్లను కన్స్ట్రక్షన్ చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఏ అనుమతులు లేకుండా కట్టే మిగతా బిల్డింగ్లను కూడా ఎక్కడికక్కడ సీజ్ చేయవలసిందిగా కోరుతూ కోర్టు ఆర్డర్ ని గౌరవించే విధంగా చూసి ప్రజలకు జిహెచ్ఎంసి అధికారులపై నమ్మకం కుదిరే విధంగా చూడాలని మనవి చేస్తున్నారు. దయచేసి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను 44 సర్వే నెంబర్లో ఎలాంటి అనుమతులు లేకుండా కట్టే బిల్డింగులలో ఎవరు కొనకూడదని కొన్నవారు ఇబ్బందులు పడతారని మనవి చేస్తున్నాను.

# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో..

## - అంగరంగవైభవంగా 9వ రోజు పత్రీజీ ధ్యాన మహాయాగం..

### - ధ్యాన సాధనయే భక్తి యోగం- బ్రహ్మర్షి పితామహ పత్రీజీ






**తెలుగు వెలుగు, హైదరాబాద్, డిసెంబర్ 29:**
పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశంలో భక్తి అనే అంశం గురించి ధ్యానులకు చక్కటి జ్ఞానాన్ని అందించారు. మీరాదేవికి కృష్ణుడి మీద భక్తి అని, సంగీతప్రియులకు సంగీతం పట్ల, ఆదిశంకరాచార్యులకు ఆత్మజ్ఞానం మీద, గౌతమ బుద్ధుడికి ధ్యానం మీద , పిరమిడ మాస్టర్లకు ధ్యాన ప్రచారం మీద భక్తి అని తెలిపారు. భక్తి విశేషం అన్ని చోట్ల ఉందన్నారు. భక్తి అంటే సమర్పణ అని తెలియజేసారు. మనసొంత స్వరూపంతో అనుసంధానం కావడమే భక్తి అని వివరించారు. భక్తి అంటే మనగురించి మనం తెలుసుకోవడం, నేను అంటే ఏమిటీ, నా స్వస్వరూపం ఏమిటీ? దానికి ఎలా చేరుకోవాలి అని తెలుసుకోవడం అని చెప్పారు. పీఎస్ఎస్ఎం కూడా ఇదే చెబుతుందన్నారు. ధ్యాన సాధనయే భక్తి యోగమని, ధ్యాన సాధన కాకుండా భక్తి యోగం ఎక్కడా లేదని స్పష్టం చేసారు. శ్రీకృష్ణుడు కూడ భగవద్గీతలో అర్జునుడితో నీతో నీవు గడుపు, యోగివికా, ధ్యాన సాధన చేయి అని బోధించారని చెప్పారు. పిరమిడ్ మాస్టర్లందరూ భక్తాగ్రసులన్నారు. అనాసాన సతి భక్తి యోగానికి దారి అని స్పష్టం చేసారు

**ఎలాంటి భయంలేకుండా జీవించాలి- పరిణిత పత్రి.**
ధ్యానులు ఎలాంటి భయంలేకుండా జీవించాలన్నారు బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ. ప్రతి పిరమిడ్ మాస్టర్ నిర్భయంగా జీవిస్తారని తెలిపారు. ధ్యానం చేసే వారు నిర్భయంగా ఉంటారన్నారు.గతం నుంచి భయం పుడుతుందని చెప్పారు. మనం సన్మార్గంలో నడుస్తున్నప్పుడు విశ్వం తోడుగావుంటుందని, దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. భయంతో ఒత్తిడి పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు ఆధ్యాత్మికంగా ఎదిగితే భయంపోతోందని చెప్పారు. అదేవిధంగా ధ్యానసాధనతో భయాలను తొలిగిపోతాయన్నారు. ధ్యానం బాగా చేసి ఆత్మశక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతికి వ్యతిరేకంగా వెళ్లకుండా, చట్టాలకు వ్యతిరేకంగా వెళ్లకుండా మంచి మార్గంలో నడిస్తే దేనికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు.

**బ్రహ్మర్షి పత్రీజీ ధ్యానాన్ని అందరికీ చేరువచేసేందుకు ఎన్నో త్యాగాలు చేసారు - పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్లహన్మంతరాజు**
బ్రహ్మర్షి పత్రీజీ కి కృతజ్ఞతగా ప్రతి ఒక్కరికీ ధ్యానం నేర్పించాలని ధ్యానులకు,పిరమిడ్ మాస్టర్లకు సూచించారు పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు. బ్రహ్మర్షి పత్రీజీ ఎంతో త్యాగం చేసి జీవితాంతం కృషి చేసి అందరికీ ధ్యానం అందించారని కొనియాడారు. కొత్తవారికి ధ్యానం నేర్పించి, పిరమిడ్ నిర్మాణం చేస్తున్నవారికి సహాయం చేసి, బ్రహ్మర్షి పత్రీజీకి కృతజ్ఞత తెలియజేయాలని కోరారు. ధ్యానం, సేవ రెండు ముఖ్యమైనవే అని స్పష్టం చేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేసేందుకు హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులు గత కొద్ది నెలలుగా కఠోర శ్రమ చేస్తున్నారని ప్రశంసించారు.ఇంత గొప్ప కార్యక్రమానికి అన్నీ విధాలుగా చేయూత ఇవ్వాలని ధ్యానులను కోరారు. అన్నదానానికి మించిందిలేదని, అందరూ అన్నదానానికి తమ వంతు సహాయం అందించాలన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయాలైన ధ్యానజగత్, శాకాహారజగత్, పిరమిడ్ జగత్ ల కోసం ప్రతి ధ్యాని విశేష కృషి చేయాలని కోరారు.

# కెపిహెచ్బి కాలనీలో దంతులూరి సుబ్బరాజు దశదినకర్మ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కె. పి. హెచ్. బి. ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకురాలు లక్మి రాజు తమ్ముడు దంతులూరి సుబ్బరాజు దశదిన కర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా విచ్చేసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అనిల్ నిమ్కర్. జన్ను సాయి శ్రీనివాస్. రాజేష్ రాయ్. పాతూరు గోపి. రెడ్డి. చిక్కం వంశీ. తిరుపతిరావు. వెంకటేశ్వరరావు. భవాని.కన్నాలత. భారతి. హేమ. సావిత్రి.సుమతి. కాంతమ్మ. మల్లికాంబ. మనీ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీ భువనవిజం గ్రౌండ్స్ లో అట్టహాసంగా స్పోర్ట్స్ కార్నివాల్ ఉత్సవాలు...






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కె పి హెచ్ బి కాలనీ భువన విజయం గ్రౌండ్లో స్పోర్ట్స్ కార్నివల్ ఉత్సవాలను భువన విజయం సేవా సమితి అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాక్స్ క్రికెట్, బాడ్మింటన్, టెన్నిస్, కిడ్స్ సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ 100ఫీట్, 200ఫీట్, పరుగు పందేలు,లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్, బీమ్ బ్యాగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన విజేత లకు జనవరి 25 వ తేదీన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ స్పోర్ట్స్ కార్నివాల్ ను వ్యాపార ప్రముఖులు వెంకటరావు, సత్యనారాయణ (పండు) సహాయ సహకారాలతో భువన విజయం సేవా సమితి ప్రెసిడెంట్ గురువు తిరుపతి రావు, సభ్యులు పి. వి రావు, నాగప్రసాద్ , రమణారెడ్డి, అమరప్రభు, వెంకట్, సుభాష్ వేణు, మురళి, కళ్యాణి, అరుణ శ్రీ లక్ష్మీ తదితరులు ఘనంగా నిర్వహించారు.

# పంచశీల పాఠశాల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి ఎన్ని నియోజకవర్గ పరిధిలోని మూసాపేటలోని పంచశీల పాఠశాలలో సోమవారం నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను కార్పొరేటర్ మహేందర్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పి.బాబురావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ , నాయకులు ఎన్ ఎస్ నారాయణ, తూము వేణు, తూము సంతోష్, బండ బద్దల భాస్కరరావు, రవి గౌడ్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న 5వ వార్డ్ మెంబర్

### - బికట్మూరి ప్రశాంతి లింగస్వామి గౌడ్

**తెలుగు వెలుగు డిసెంబర్ 28 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామపంచాయతీ పరిధిలో 5వ వార్డ్ మెంబర్ కట్కూరి ప్రశాంతి లింగస్వామి ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా 5వ వార్డ్ మెంబర్ గా నన్ను గెలిపిస్తే మన వార్డులో గల రోడ్డుపై రాకపోకలు అధికంగా ఉండడం వలన వృద్ధులకు గాని ,పిల్లలకు గాని, వాహనాల చేత ఇబ్బంది కలగకుండా రోడ్డుపైన బ్రేక్ కట్టలు నిర్మిస్తానని వాగ్దానం చేశారు. ఆ వాగ్దానంలో భాగంగా 5వ వార్డ్ నెంబర్ గా గెలిచిన తదుపరి ఇచ్చిన మాట ప్రకారం రోడ్డుపైన బ్రేక్ కట్టల నిర్మాణం సోమవారం రోజున చర్చి నుండి చౌరస్తా వరకు గల రోడ్డుపై తన సొంత నిధులతో 5 బ్రేక్ కట్టలు నిర్మాణం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలకరాజు చందన రాజు, ఉప సర్పంచ్ కట్కూరి భాస్కర్, కట్కూరి వెంకటేష్ గౌడ్, వీరమల్ల శ్రీను, కట్కూరి నరసింహ, బాలగోని భాస్కర్, బాలగోని క్రాంతి, షేక్ సాదిత్, ఎల్లంకి జంగయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథం చాటుకున్న ఎల్లంబావి గ్రామ ఉపసర్పంచ్

### - సామిడి శ్రీనివాసరెడ్డి ఎల్లం బావి గ్రామ ఉప సర్పంచ్

**తెలుగు వెలుగు డిసెంబర్ 28 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**
చౌటుప్పల్ మండలం ఎల్లం బావి గ్రామానికి చెందిన చెరుకు ధనలక్ష్మి ఈ రోజు ఉదయం మరణించారు ఇట్టి విషయం తెలుసుకున్న ఎల్లం బావి గ్రామ ఉపసర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి వారి పార్థివ దేహానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, మానవతా దృక్పథంతో ఎల్లం బావి గ్రామ ఉప సర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి ఆమె అంత్యక్రియలు కార్యక్రమం కోసం ముందుకు వచ్చి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం మొత్తం అంత్యక్రియలు చేయుటకకి ముందుకు వచ్చారు.గ్రామ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన తనకు తోచిన సహాయం చేయడం అపద సమయం లో ముందుండి ఆదుకుంటున్న గ్రామ ఉప సర్పంచ్ సామిడి శ్రీనివాస్ రెడ్డి ని గ్రామ ప్రజలు యువకులు అభినందించారు. ఎన్నికల సమయంలో గెలవకముందుకు ఎన్నో హామీలు ఇచ్చిన నాయకులను చూసాము, గెలిచాక హామీలను మరిచిపోయే నాయకులను కూడా ఎందరినో చూసాము, కానీ ఎల్లం బావి గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఎప్పుడు ప్రజల మధ్యలోనే ఉంటారు తనకు తోచిన సహాయం చేస్తాడు అని గ్రామ ప్రజలు కొనియాడారు

# నూతన సర్పంచ్ గా ఎన్నికైన పాత్రికేయులు దామోదర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన బండి రమేష్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన దామోదర్ రెడ్డి సోమవారం కూకట్పల్లి నియోజకవర్గ కార్యాలయం హేమ దుర్గాభవన్లో టి పి సి సి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన దామోదర్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. దామోదర్ రెడ్డి ఎన్నికల ముందు వరకు హైదరాబాద్ కూకట్పల్లి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రాంతాల్లో పాత్రికేయులుగా పని చేశారని రాష్ట్రంలో పంచాయితీలకు ఎన్నికలు ప్రకటించడంతో ఎన్నికల్లో పాల్గొన్న దామోదర్ రెడ్డి తన స్వగ్రామం నుంచి ప్రెసిడెంట్ గా గెలుపొందారు అన్నారు. తనను కలిసిన దామోదర్ రెడ్డిని అభినందిస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి మేర కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, రాఘవేంద్ర, విటల్ రెడ్డి, మొయినుద్దీన్, హమీద్, కొండల్ రెడ్డి, కిట్టు, రజినీకాంత్ ,తిరుపతయ్య, మధుమోహన్, వినయ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ :29**





మాజీ ప్రజా ప్రతినిధులైనటువంటి లిమాజీ సర్పంచుల బిల్లులను చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ దిడిగి మాజీ సర్పంచ్ కరుణ్ రాజ్ ,రాయి పల్లి డి సర్పంచ్ విజయ్ ని ఈ రోజు తెల్లవారుజామున ఇంటి వద్ద అరెస్ట్ చేసి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ ఎన్నాళ్లీ అరెస్టులు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు పోలీసులు పది పదిహేను సార్లు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బధించడం జరిగిందని మాజీ సర్పంచులు గ్రామ ప్రథమ పౌరులుగా కొనసాగి అప్పులు తెచ్చి గ్రామాల్లో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించి వీధి లైట్లు వేయించి ఇలా అనేక కార్యక్రమాలకు గ్రామ పంచాయితీ లో నిధులు లేనప్పటికీ సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సర్పంచులను అగౌరవపరుస్తూ పెండింగ్ బిల్లులను చెల్లించడం చేతగాక పోలీసులచే అక్రమ అరెస్టులను చేయించడం దారుణం అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు డిమాండ్ చేశారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వంటేరు ప్రతాపరెడ్డి

**గజ్వేల్ డిసెంబర్ 29 తెలుగు వెలుగు**
గజ్వేల్ మండలంలోని పిడిచెడ్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్ల రాములు ఆకస్మాత్తుగా గుండెపోటు తొ మృతి చెందాడు విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి వారి భౌతికకాయానికి పూలమాలవేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు వారి వెంట మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి తదితరులున్నారు

# బాలాజీ నగర్ లో సీనియర్ సిటిజన్స్ భవనం ఘనంగా ప్రారంభం...

### - ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కృష్ణారావు ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ రావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ ప్రగతి నగర్ లో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీనియర్ సిటిజన్ బిల్డింగ్ను కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్సీ కె నవీన్ రావు బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబురావుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రగతినగర్ పరిసర ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ టిఆర్ఎస్ అధ్యక్షుడు స్వేచ్ఛ ప్రభాకర్ గౌడ్, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు భూమన్న అశోక్ శ్రీనివాస్ , మాజీ అధ్యక్షుడు వినోద్ కుమార్, అశోక్ కృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో ఉత్సాహవంతమైన పోటీలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో ఉత్సాహవంతమైన మ్యాచ్‌లు ఆడారు.
హైదర్‌నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ సభ్యులు యువత ఐక్యత శారీరక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు డిసెంబర్ 28, 2025న రాత్రి బాచుపల్లి ఎస్ ఎన్ టి బాక్స్ క్రికెట్ అకాడమీలో క్రికెట్ మ్యాచ్‌లు ఆడారు. మొత్తం 15 మంది సభ్యులు 2 బృందాలుగా విభజించుకుని ఉత్తేజకరంగా పోటీపడ్డారు. చివరికి 'స్టార్స్ టీమ్' విజయం సాధించింది.
ఈ సందర్భంగా
హైదర్ నగర్ డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ మాట్లాడుతూ
ఈ కార్యక్రమం యువతలో రాజకీయ ఆసక్తి, సమాజ సేవా భావాన్ని పెంచడానికి మార్గదర్శకంగా నిలిచింది అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ యువజన నాయకులు డి.నిఖిల్, మహేశ్,కిరణ్,రాకేష్,శివ ప్రసాద్,శామ్యూల్, అజ్జు,తరుణ్, టీంకు, మహేందర్, వినయ్ , శ్రీను, సాయి టిప్పు, అభి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మునగాల యాదగిరి కి ఘనంగా సన్మానించిన 3 వార్డు మెంబర్ పందుల ప్రియాంక లింగస్వామి

**మునుగోడు తెలుగు వెలుగు డిసెంబర్ 29**



మునుగోడుకు చెందిన పంచాంగ సిద్ధాంతి,జ్యోతిషులు మునగాల యాదగిరి ఆచార్యులు ఈ నెల 14న మధురైలో జ్యోతిష యోగ శాస్త్ర విశ్వవిద్యాలయం ఫ్లోరిడా ద్వారా జ్యోతిష పరిశోధనలో డాక్టరేట్ పట్టా పొందారు.నక్షత్ర నాడీ సిద్ధాంతం మీనా2 పద్ధతిలో జాతకంలో ప్రభుత్వ ఉద్యోగం రావడానికి ఎలాంటి గ్రహ స్థితి వలన పొందుతారనే విషయంపై ప్రో.డా.శరవన్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేశారు.జ్యోతిష యోగ శాస్త్ర విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రో.డా.ఎన్ వి.ఆర్ రాజా ,సి.ఇ.ఓ ప్రో.డా హైమావతి పలువురు జ్యోతిష శాస్త్ర పరిశోధకుల సమక్షంలో మునగాల యాదగిరి ఆచార్యులు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగశేఖర్, రేవెల్లి సైదులు పామనుగుళ్ళ నవీన్ కుమార్ మునగాల సీతయ్య, పందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం డిసెంబర్ 30 2025

## లయన్ వెంకట సుబ్బయ్యకు బెస్ట్ క్లబ్ అవార్డు



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

సమాజంలో ఎన్నో విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆకలితో అలమటిస్తున్న ఎందరో ఆభాగ్యులకు తిండి పెట్టి ఆదరించడమే కాక కరోనా సమయంలో వ సుమారు ఆరు వేల మందికి బియ్యం, కూరగాయలు పంచి వారి హృదయంలో స్థానం సంపాదించకున్న లయన్ దీటీ వెంకట సుబ్బయ్యజిల్లా స్థాయి బెస్ట్ క్లబ్ అవార్డు అందుకున్నారు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను హనుమకొండ రాయల్స్ క్లబ్ బెస్ట్ క్లబ్ గా ఎంపికవగా ఆ క్లబ్ అధ్యక్షుడు లయన్ దీటి వెంకట సుబ్బయ్యకు బెస్ట్ లయన్స్ క్లబ్ అవార్డు దక్కింది. వెంకట సుబ్బయ్య సామాజిక కార్యక్రమాలతో పాటు రియల్ ఎస్టేట్ రంగంలో కూడా తన ప్రత్యేకతను చాటుకుని, లయన్స్ క్లబ్ సేవలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ నుండి ఈ అవార్డు అందుకున్నారు.

## భీమదేవరపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్ మాచర్ల కుమారస్వామి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

గ్రామ అభివృద్ధిలో.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాత్ర కీలకం. ఇటీవల భీముదేవరపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికై, గ్రామ సర్పంచ్ గా మాచర్ల కుమారస్వామి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, పాలకవర్గం గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ.. భీమదేవరపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు సరిగా జరగాలంటే మీ యొక్క సహాయ సహకారాలతోనే జరుగుతాయని, కాబట్టి మీరందరూ కష్టపడి పనిచేసి గ్రామంలో పరిశుద్ధ పనులు సరిగా జరిగే విధంగా కృషి చేయాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య , సెక్రటరీ రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదయ్య ,శ్రీనివాస్ రెడ్డి,లలిత, అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్ క్రీడలకు మల్లికుదుర్ల విద్యార్థులు ఎంపిక

» విద్యార్థుల ఉత్తమ ప్రదర్శన



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నవంబర్ 2 న పైడిపల్లి క్రీడా మైదానంలో 14 సంవత్సరాల బాలబాలికల హ్యాండ్ బాల్ ఎంపిక నిర్వహించారు. అందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లికుదుర్ల 9వ తరగతి విద్యార్థులు స్రవంతి, సరళ, ప్రవీణ్ పాల్గొని ఆటలో ప్రతిభను కనబరిచి ఈ నెల మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట లో 27 నుండి 29 వరకు జరుగు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనారు. అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచారు. సాఫ్ట్ బాల్ క్రీడలో పదవ తరగతి విద్యార్థులు శాలిని, రోహిత్ తొమ్మిదవ తరగతి విద్యార్థిని స్రవంతి మెదక్ జిల్లా మనోహరాబాద్ నందు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో 24,25, 27,28 తారీఖులలో పాల్గొన్నారు. బాలుర విభాగంలో తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .జయసాగర్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సత్య, గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక, పి.డి. ఎ.రాజేశ్వరి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు మల్లికుదుర్ల గ్రామ పెద్దలు అభినందించారు.

## శౌచగృహం లను ప్రారంభించిన కటంగురి అంజలిదేవి రెడ్డి, సర్పంచ్ శ్యామల కుమార్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**





ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ (ఎం ఏ టి ఏ) సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలకు రూ. 2 లక్షల వ్యయంతో విద్యార్థుల సౌకర్యార్థం శౌచగృహం (మరుగుదొడ్ల) ను కటంగురి అంజలిదేవి, రెడ్డి,సర్పంచ్ శ్యామల కుమార్ ఎంఈఓ రాములు నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పాఠశాల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలకు ఎం ఏ టి ఏ సహకారం అందిస్తుందని అన్నారు. ఎం ఏ టి ఏ సహకారంతో నిర్మించిన విద్యార్థుల బాత్రూమ్ పనులను ఎంతో శ్రద్ధతో దగ్గర ఉండి చేయించిన స్కూల్ హెచ్ఎం జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణ లకు మా తరుపున ప్రత్యేక ధన్యవాలు తెలుపుతున్నాం అన్నారు విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎం ఏ టి ఏ అసోసియేషన్ ఉప అధ్యక్షులు కటంగూరి విక్రాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బొమ్మెడి తిరుపతి, చింటూ,రాజయ్య, రేణుకుంట్ల రాములు, ఎజ్జు శ్రీను,కార్యదర్శి శ్రీనివాస్,గొట్టే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని నవ్వుల రేడు నేరెళ్ల వేణుమాధవ్

» ఘనంగా నేరెళ్ల వేణుమాధవ్ స్మారక ప్రతిభా పురస్కారాల కార్యక్రమం

» రామా చంద్రమౌళికి నేరెళ్ల వేణుమాధవ్ స్మారక ప్రతిభా పురస్కారం







**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

ప్రపంచానికి నవ్వులు పంచి, వందలాది ఔత్సాహిక కళాకారులు తయారవడానికి ప్రేరణగా నిలిచిన మహనీయుడు మరపురాని నవ్వుల రేడు నేరెళ్ల వేణుమాధవ్ అని ట్రస్టు అధ్యక్షురాలు నేరెళ్ల శోభా- వేణుమాధవ్ అన్నారు. ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ 94వ జయంతి, స్వరార్చన కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. తొలుత నేరెళ్ల వేణుమాధవ్ ఘనంగా నిర్వహించారు. తొలుత హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ కళాప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజాకవి, ప్రముఖ గాయకుడు వరంగల్ శ్రీనివాస్, ప్రముఖ సినీ, మిమిక్రీ కళాకా రుడు ఫన్ స్టార్ శివారెడ్డి, జబర్దస్త్ ఫేమ్, సినీ నటుడు రాకింగ్ రాకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు నేరెళ్ల శోభావతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో ఉన్న కళ బయటికి తీసుకువచ్చేందుకు నేరెళ్ల వేణుమాధవ్ ఎంతో కృషి చేశారన్నారు. కల ఎవరి సొత్తు కాదని, ఎవరు నేర్చుకుంటే వారికి వస్తుందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కార్యదర్శి డాక్టర్ అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. వేణుమాధవ్ ప్రదర్శన ఇచ్చిన తర్వాత ప్రతి సారి ఎలా ఉంది అని అడిగేవారని, నేను బాగున్నది అని చెప్పేవాడిన్నారు. ఆయన్ను ప్రతిక్షణం గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. అత్యంత ఉన్నత శిఖరాలకు మిమిక్రీ కళను తీసుకెళ్లారని గుర్తుచేశారు. వివిధ ప్రముఖుల గొంతులను సహజంగా అనుకరిస్తూ, హాస్యంతో పాటు సందేశాత్మక అంశాలను కూడా అందిస్తూ మిమిక్రీ కళకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల నుంచి విశేష స్పందన పొందిన బాలమురకృష్ణ, యువతకు ప్రేరణగా నిలిచి, భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ కవి, కథా రచయిత, నవలాకారులు ప్రొఫెసర్ రామాచంద్రమౌళికి నేరెళ్ల వేణుమా ధవ్ స్మారక ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. కార్యక్ర మంలో నేరెళ్ల శ్రీనాథ్, నేరెళ్ల రాధాకృష్ణ, సలహా మండలి సభ్యులు డాక్టర్ గిరిజామనోహర్ బాబు, వనం లక్ష్మీకాంతారావు, కొణతం కృష్ణ, పాట్లపల్లి శ్రీనివాసరావు తదితలు పాల్గొన్నారు.

**మిమిక్రీతో ఆకట్టుకున్న ఫన్ స్టార్ శివారెడ్డి, జబర్దస్త్ ఫేం రాకేష్**

ఫన్ స్టార్, సినీ నటులు శివారెడ్డి, జబర్దస్త్ ఫేం రాకేష్ వారి మిమిక్రీతో ప్రేక్షకులను మంత్రముగ్ధ లను చేసి అలరించారు. ఈ సందర్భంగా ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. అనంతరం నేరెళ్ల వేణుమాధవ్ శిష్యులు, ప్రముఖ మిమిక్రీ కళాకారుల ధ్వన్యను కరణతో అందరినీ అలరించారు. మిమిక్రీ కళాకారులు అంజన్కు మార్, రాజ్కుమార్, దామోదర్, రాజు, మక్సూద్, పరశురాము, సదా శివ, కిరణ్, మనోహర్, హన్మంతరావు, శ్రీను, వేణు, శ్రీనివాస్, రెహ మాన్, పరమేశ్, నారాయణ, జంగోజీ, శ్రీధర్, భాస్కర్, బాబర్, రామస్వామి, స్వామి, సత్యం, కృష్ణ, సుబ్రహ్మణ్యం, సాంబశివుడు, ఇందిర, నిజామాబాద్ శంకర్, బాబుమియా, మధు పాల్గొన్నారు.

## ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు నిఫ్ట్ స్కాలర్‌షిప్ పరీక్ష

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

హైదరాబాద్ లోని దిల్ సుఖ్‌నగర్, కూకట్‌పల్లిలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్ట్), 2026 విద్యా సంవత్సరం కోసం ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉద్యోగ ఆధారిత డిప్లొమా మరియు పీజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి స్కాలర్‌షిప్ పరీక్షను ప్రకటించింది. ప్రతిభావంతులైన విద్యార్థులు ఫ్యాషన్ పరిశ్రమలో కెరీర్‌ను కొనసాగించేలా ప్రోత్సహించడానికి నిఫ్ట్ వార్షిక చొరవలో భాగంగా, స్కాలర్‌షిప్ పరీక్ష జనవరి 4, 2026న నిర్వహించ బడుతుంది. ఈ సందర్భంగా నిఫ్ట్ చైర్‌పర్సన్ కన్నెబోయిన గీతా యాదవ్ మాట్లాడుతూ.. ఫ్యాషన్ పరిశ్రమ వేగవంతమైన మార్పులు, నిరంతర వృద్ధిని చూస్తోందని, దీనివల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఫ్యాషన్ బోటిక్‌లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న జీవనశైలి, యువత, మహిళల్లో ఫ్యాషన్ పట్ల పెరుగుతున్న ఆసక్తి ఈ ధోరణికి కారణమని ఆమె అన్నారు. ప్రతి వేడుకలోనూ దుస్తులు మరియు స్టైలింగ్ సామాజిక స్థితికి చిహ్నంగా ఎక్కువగా చూడబడుతు న్నందున, ఫ్యాషన్





రంగం అతిపెద్ద ప్రపంచ పరిశ్రమలలో ఒకటిగా ఉద్భవించింద న్నారు. ఫ్యాషన్ పరిశ్రమ మహిళలకు కార్పొరేట్ రంగంతో పోల్చదగిన అద్భుతమైన స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని ఆమె మరింత హైలైట్ చేశారు. చాలా మంది మహిళలు, ఐటీ మరియు కార్పొరేట్ సంస్థలలో పని చేస్తున్నప్పుడు, పని -జీవిత సమతుల్య సవాళ్లను ఎదుర్కొంటారు, ఇది ఫ్యాషన్ డిజైనింగ్ వంటి సృజనాత్మక సౌకర్యవంతమైన కెరీర్ ఎంపికలను ఎంచుకోవడానికి వారిని ప్రేరేపిస్తుంది. నిఫ్ట్ యొక్క లక్ష్యం మధ్యతరగతి విద్యార్థులను ప్రొఫెషనల్ ఫ్యాషన్ డిజైనర్లుగా పెంచడం, తద్వారా మహిళా సాధికారతకు దోహదపడటం అని గీతా యాదవ్ నొక్కి చెప్పారు. ప్రపంచీకరణ ఫ్యాషన్ రంగంలో విస్తారమైన అవకాశాలను తెరిచిందని, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు రెండూ ఉపాధి అవకాశాలను పెంచడానికి నైపుణ్య అభివృద్ధి కోర్సులను ప్రోత్సహిస్తాయని కూడా ఆమె పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పోస్ట్- గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హతగల అభ్యర్థులు - ముఖ్యంగా యువతులు మరియు ఔత్సాహిక డిజైనర్లు - ఫ్యాషన్ ప్రపంచంలో అవకాశాలను దరఖాస్తు చేసుకోవడానికి మరియు సద్వినియోగం చేసుకోవడానికి ప్రోత్సహించబడ్డారు.

స్కాలర్‌షిప్ పరీక్ష జనవరి 4, 2026న జరుగుతుందని, మరిన్ని వివరాల కోసం, అభ్యర్థులు www.nifdindia.in ని సందర్శించవచ్చు లేదా 9030610033 / 9030610055 నంబర్‌లను సంప్రదించవచ్చని తెలిపారు.

## వరంగల్ అర్బన్ జమాత్ అహ్లే హదీథ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

వరంగల్ అర్బన్ జమాత్ అహ్లే హదీథ్ కమిటీ ఎన్నికలు ఆదివారం నగరంలోని కాస్మో కన్వెన్షన్ హాల్, ఎల్‌బీ నగర్లో ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలను జమియత్ అహ్లే హదీథ్ తెలంగాణ అడహక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ సలేహ్ మెహదీ యాఫీ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగింది. ఈ సందర్భంగా జమియత్ అహ్లే హదీథ్ హైదరాబాద్ నుంచి హఫీజ్ అబ్దుల్ ఖయ్యూమ్, లియాఖత్,సుఫ్యాన్ తదితర అడహక్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అబ్దుల్ రెహ్మాన్ ముహమ్మదీ మదనీ ప్రధాన కార్యదర్శిగా షేక్ సబీర్ నయ్యర్ కోశాధికారిగా సి.తాహిర్ ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ రహీమ్ జాయింట్ సెక్రటరీగా షేక్



అబిద్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా యాకూబ్,దావూద్ ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవీకాలం ఐదు సంవత్సరాలుగా ఉంటుంది. ఈ సందర్భంగా మాట్లాడిన సలేహ్ మెహదీ యాఫీ,హఫీజ్ అబ్దుల్ ఖయ్యూమ్,లియాఖత్‌లు మాట్లాడుతూ,నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అల్లాహ్ అప్పగించిన బాధ్యతలను పూర్తి నిజాయితీతో నిర్వర్తించాలని సూచించారు. ప్రజలంతా ఏకేశ్వరోపాసన,ప్రవక్తత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మసీదులు,కబ్రస్తాన్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, షూరా సభ్యులు కమిటీకి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజీపేట, రాయపుర, హనుమకొండ, సుబేదారి, చార్‌బావోలి, నిజాంపుర, చింతల్, జాన్‌పాక్ షాహీద్ తదితర ప్రాంతాలకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖహర్, మహ్మద్ అబ్దుల్ హకీమ్, మహ్మద్ అబ్దుల్ వహీద్, మహ్మద్ అబ్దుల్ సత్తార్, మహ్మద్ అబ్దుల్ అమ్మర్, మహ్మద్ ఫిరోజ్ ఖాన్, మహ్మద్ సలీం ఖాన్, హకీమ్ బేగ్ తదితరులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులకు, వారి బంధువులకు చికిత్స, ఖర్చు, స్థితిగతిని తెలియజేయాలి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, డిసెంబర్ 29**

ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులకు, వారి బంధువులకు చికిత్స నిమిత్తం దాదాపుగా అయ్యే ఖర్చును తెలియజేయడమే కాకుండా రోగి యొక్క స్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని కౌన్సిలింగ్ నిర్వహించాలని , రికార్డులను సరిగా నిర్వహించాలని హనుమకొండ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు. వివిధ సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలకు స్పందించి ఆయన సోమవారం చక్రవర్తి హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డి ఎం హెచ్ ఓ జారీ చేసిన, ఇతర సంబంధిత అనుమతి పత్రాలతో పాటుగా తారిప్ లిస్ట్, సందర్శిస్తున్న డాక్టర్ వివరాలు, ల్యాబ్ లను పరిశీలించారు. అనుమతి పత్రాలు అన్నింటిని రిసెప్షన్ లేదా అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పేషంట్లతో వారి బంధువులతో మాట్లాడారు. ఇప్పటివరకు





ఎంత పే చేశారు. మీకు ఎప్పటికప్పుడు రోగి స్థితిని తెలియజేస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల ఫీజు, ల్యాబ్ ఇతర పరీక్షలకు ఎంత తీసుకుంటున్నారు. వాటికి సంబంధించిన ధరల పట్టికను చూశారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు మానవీయ కోణంలో చికిత్స అందించాలన్నారు. అనంతరం మహి హాస్పిటల్ ను సందర్శించి అనుమతి పత్రాల తో పాటు



వివిధ విభాగాలను తనిఖీ చేశారు ప్రోగ్రాం అధికారి మాతా శిశు సంక్షేమం డాక్టర్ రుబీనా గ్రావిడ్ హెూమ్, విజయ దయాగ్నొస్టిక్స్ కళ్యాణి హాస్పిటల్ ,లుమినిస్ హాస్పిటల్ లను తనిఖీ చేశారు. సి సెక్షన్ సాధారణ ప్రసవాలు ఎంటీపి, ఫామ్ ఎఫ్ రికార్డులను తనిఖీ చేశారు. స్టాటిస్టికల్ అధికారి జి ప్రసన్నకుమార్ ,హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి, సందీప్ లు పాల్గొన్నారు.

## ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు పలు రైళ్ల రాకపోకల్లో ఆలస్యం

**తెలుగు వెలుగు విశాఖపట్నం,డిసెంబర్ 29**

అనకాపల్లి జిల్లా ఎలమంచిలి వద్ద ఎర్నాకుళం ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లే పలు రైళ్లతో పాటు విశాఖకు రావాల్సిన మరికొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్లాల్సిన ఉదయ్ ఎక్స్‌ప్రెస్, పూరీ-తిరుపతి, ఈస్ట్‌కోస్ట్, బెంగళూరు హంసఫర్, షాలిమార్-చర్లపల్లి(18045), విశాఖ-లింగంపల్లి (12805), విశాఖ-గుంటూరు (17240) ఎక్స్‌రైళ్లు 3-4 గంటలు ఆలస్యమయ్యాయి. విశాఖకు రావాల్సిన గోదావరి, తిరుపతి-హావ్‌డా కూడా ఆలస్యంగా నడుస్తున్నాయి. ఎలమంచిలిలో ఆగే రైళ్లను అధికారులు విశాఖలో నియంత్రించి పంపుతున్నారు. ఎలమంచిలిలో స్టాప్ లేని వాటిని యథావిధిగా పంపిస్తున్నారు. వందేభారత్, జన్మభూమి సూపర్‌ఫాస్ట్ రైళ్లు విశాఖ నుంచి యథావిధిగా బయల్దేరాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తుండటంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సింహాద్రి, జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ల కోసం పెద్ద ఎత్తున నిరీక్షిస్తున్నారు. ఎలమంచిలిలో జనరల్ టికెట్లను రైల్వే అధికారులు నిలిపివేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. రైలు ప్రమాదం నేపథ్యంలో పలు స్టేషన్లలో హెల్ప్‌లైన్ నంబర్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. రైళ్ల సమాచారానికి సంబంధించిన వివరాలను కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
మంగళవారం డిసెంబర్ 30 2025

## ప్రతి గ్రామపంచాయతీలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి - పంజాల అశోక్ గౌడ్

**- ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు**



**గజ్వేల్ డిసెంబర్ 29, తెలుగు వెలుగు**

గజ్వేల్ బిజెపి మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన గజ్వేల్ లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజశేఖరరెడ్డి కి ప్రతి గ్రామ పంచాయతీ లో నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం ద్వారానే జరుగుతుంది కావున నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది ముఖ్యమంత్రి ఫోటో ఏ విధంగా పెడతారో అదేవిధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని తెలపడం జరిగింది అని అన్నారు ,మరో వారం రోజుల్లో నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోతే మా మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ఫోటోను మేమే స్వయంగా ప్రతి గ్రామ పంచాయతీ లో పెడతామని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వంజరి రాజు, వెంకటేష్ గౌడ్ మండల ప్రధానకార్యదర్శి లు ఇప్ప స్వామి,బారు అరవింద్ మండల నాయకులు కర్నాల శ్రీనివాసు ,కూమర్ గౌడ్,గణపతి, స్వామి ,బాచిని శివప్రసాద్,స్వామి,చంద్రం, నరేష్ గౌడ్, కరుణాకర్,యాదగిరి, నవీన్, మహేష్,రవిదంర్, మల్లేశం ,మహెందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు

## లారీ అతివేగంతో కారు డి. కొనడంతో ముగ్గురు మృతి






**తెలుగు వెలుగు జనగాం జిల్లా**

తేదీ. 29. 12. 2025ఈరోజు తెల్లవారుజామున సుమారు 5:30 గంటల నుండి 06:00 గంటల మధ్యలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంజనాపురం మిట్టపల్లి గ్రామాల మధ్య నేషనల్ హైవే పై లారీ నంబర్ MH 25AJ 5543 మరియు కార్ నెంబర్ T G 27A 2203 (NEXON) రెండు ఎదురెదురుగా ఢీకొన్నవి. యాక్సిడెంట్ కావడంతో అనంతరం లారీ డ్రైవరు పరారీలో ఉన్నాడు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఇద్దరు చనిపోగా మార్గ మధ్యలో మరొకరు మృతి ముగ్గరికి దెబ్బలు తగలగా 108 అంబులెన్స్ ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు కారులో ప్రయాణిస్తున్న జనగాం జిల్లా స్టేషన్ ఘన్పూర్ కు చెందిన వాళ్లు గుర్తించారు పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ ఒక రోజు జైలు శిక్ష

**- మద్యం సేవించి వాహనాలు నడిపిన (13) మందికి 1,13,000/- జరిమానా**



**గజ్వేల్ డిసెంబర్ 29,తెలుగు వెలుగు**

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 15 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సి. మనివీర్, ముందు హాజరుపరచగా విచారణ చేసి (13) మందికి 1,30, 000/- రూపాయల జరిమానా (02) వ్యక్తులకు 01 రోజు జైలు శిక్ష విధించారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్

**- రైతుల నీటి కష్టాన్ని తీర్చాలని వినతి**



**గజ్వేల్ డిసెంబర్ 29, తెలుగు వెలుగు**

రైతుల నీటి కష్టాన్ని తీర్చాలని కోరుతూ సింగాటం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సోమవారం హైదరాబాదులో కలిసి సింగాటం బూరుగుపల్లి అనంతరావుపల్లి పిడిచేడ్ గ్రామాలకు మల్లన్న సాగర్ కెనాల్ నుండి నీటిని విడుదల చెయ్యాలని గ్రామాలకు సాగునీరు అందించాలని కోరారు కార్యక్రమంలో సింగాటం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ తాటికొండ రామిరెడ్డి కీసరి కరుణాకర్ గౌడ్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నకొండూర్ గ్రామ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం

**- తిగుళ్ల చంద్రయ్య చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్**

**తెలుగు వెలుగు డిసెంబర్ 28 రిపోర్టర్ గజం శ్రవణ్ నేత**

చిన్నకొండూర్ గ్రామ సర్పంచుగా గెలిపించిన చిన్నకొండూర్ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని నూతన సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య అన్నారు. చిన్నకోడూరు గ్రామంలో రైతులు బావుల కాడికి వెళ్లే దారి కి కి ఇరువైపులా చెట్లు పెరగడం వల్ల రోడ్ సరిగ్గా కనపడక రైతుల ఇబ్బందిని గమనించిన నూతన సర్పంచ్ జెసిబి తో కంప చెట్లను తీసి వేయడం జరిగింది. నిరంతరం ప్రజపక్షమే తన ఆశయమని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాల ఫలితంగానే నేడు సర్పంచ్ పదవి లభించిందని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమిటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చూపిన బాటలో పయనిస్తూ వారు చేసిన అభివృద్ధిని కొనసాగిస్తానని అన్నారు. తన హయాంలో చిన్నకొండూర్ గ్రామ పంచాయతీని జిల్లాలో




ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతి పథకం ను అర్హులైన వారికి అందించడమే నా ప్రధాన ధ్యేయమని అన్నారు.నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు, వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తాను. గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకొచ్చేలా,ఉప సర్పంచ్,వార్డ్ నెంబర్ ల తో కలిసి సమన్వయంతో పని చేస్తాను అని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాలు,





పారిశుధ్యం, త్రాగునీరు, రోడ్లు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు న్యాయం అందే విధంగా తన సేవలు ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ ఎన్నిక చిన్నకొండూర్ గ్రామంలో ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు ప్రజలు, యూవకులు అభిప్రాయపడ్డారు అని అన్నారు.

## గచ్చిబౌలి స్టేడియంలో చరిత్ర సృష్టించిన అభినయ కూచిపూడి

**- రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన చింతల్ డాన్స్ అకాడమీ**

**హైదరాబాద్, డిసెంబర్ 27 తెలుగు వెలుగు**

చింతల్‌కు చెందిన అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక "కూచిపూడి కళా వైభవం %-% 2" కార్యక్రమంలో పాల్గొని రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.

ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో అకాడమీకి చెందిన 57 మంది విద్యార్థులు ఒకే వేదికపై సమన్వయంతో, శాస్త్రీయతతో కూడిన కూచిపూడి నృత్యాన్ని అత్యున్నత స్థాయిలో ప్రదర్శించారు. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే నృత్య భంగిమలు, తాళలయ సమన్వయం, భావవ్యక్తీకరణతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.

ఈ అద్భుత విజయానికి అకాడమీ వ్యవస్థాపకురాలు, ప్రముఖ కూచిపూడి నృత్య గురువు కొండూరు నాగ సుధ



గోపాల్ అందించిన కఠినమైన శిక్షణ, అంకితభావమే ప్రధాన కారణమని కళాభిమానులు ప్రశంసించారు. గురువు మార్గదర్శకత్వంలో శిష్యులు సాధించిన ఈ ఘనత అకాడమీకి మాత్రమే కాకుండా హైదరాబాద్ నగరానికే గర్వకారణంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ రికార్డు సాధనలో



భాగమైన విద్యార్థులు: పీ.ఎన్.ఎన్.వి. గాయత్రి దేవి, కె. హర్షిణి, జి. మౌనిక, లోహితా రెడ్డి, నందిత తదితరులు విశేషంగా రాణించారు. ఈ విజయానికి తల్లిదండ్రులు, కళాభిమానులు, సాంస్కృతిక ప్రముఖులు అభినందనలు తెలియజేస్తూ, అభినయ కూచిపూడి డాన్స్ అకాడమీ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గజ్వేల్ ఎమ్మెల్యేగా... కెసిఆర్ ఉండడం ఇక్కడి ప్రజల దురదృష్టకరం

**- ప్రజల సొమ్ము అప్పనంగా మేస్తున్న గులాబీ అధిపతి కేసీఆర్**
**- ముంపు బాధితులు, గజ్వేల్ ప్రజల సమస్యలు గాలికి వదలడం సిగ్గుచేటు**
**- క్యాబినెట్ హోదా పొందుతున్న కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి**
**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**

**గజ్వేల్ డిసెంబర్ 29 తెలుగు వెలుగు**

గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ఉండడం ఈ ప్రాంత ప్రజల దురదృష్టకరం కాగా, సమస్యలను గాలికి వదిలి ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన



మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వం కోల్పోయిన నిర్వాసితులు, గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో చర్చించాల్సిన కేసిఆర్ అవేమి పట్టించుకోకుండా హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్లిపోవడం సిగ్గుచేటని నిలదీశారు. కేవలం ప్రభుత్వ సదుపాయాలు, ప్రజల సొమ్మును ఎంజాయ్ చేస్తున్న ఆయన ఒక్క నిమిషం కూడా ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ నిర్వాసితుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి నిధులు సాధించాల్సిన ఆయన అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ వారిని అరిగోస పెడుతున్నట్లు చెప్పారు. పేద ప్రజల లక్షల కోట్లు దండుకున్న కేసీఆర్ కుటుంబం ఇప్పటికే విచ్చిన్నం కాగా, పేదల ఉసురు ఊరికే పోదని ఎద్దేవా చేశారు. ముంపు బాధితులకు అరచేతిలో వైకుంఠం చూపిన కేసీఆర్, హరీష్ రావు, అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డిలకు వారి ఉసురు తప్పకుండా తగులు తుందని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రి హోదాలో, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్ గజ్వేల్ నియోజక వర్గానికి నయా పైసా సాధించకపోవడం ప్రజలు చేసుకున్న పాపమని, దమ్ముంటే ఇక్కడి బిఆర్ఎస్ నేతలు ఫాంహౌజు వెళ్లి కేసీఆర్ ను నిలదీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నేతలు సమీర్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, జహంగీర్, భాస్కర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయ కేసులో ఇద్దరు అరెస్టు

**జగదేవ్పూర్ డిసెంబర్ 29, తెలుగు వెలుగు**

జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినామని గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డీ తెలిపారు జగదేవ్పూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ శ్రీ ఓ. దామోదర్ పోలీస్ సిబ్బందితో కలిసి జగదేవ్పూర్ గ్రామ శివారులోని కెనాల్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కొండపోచమ్మ వైపు నుండి జగదేవ్పూర్ వైపు అనుమానాస్పదంగా వస్తున్న మోటార్ సైకిల్‌ను అడ్డుకొని తనిఖీలు చేయగా వర్గల్ మండలం గౌరారం గ్రామానికి చెందిన మంకీ వంశి ( 23),నర్సంపల్లి గ్రామానికి చెందిన గంటె



మనోజ్, (19) నిందితుల వద్ద 47 గ్రాములు నిషేధిత గంజాయి లభ్యమైంది. గంజాయిని సీజ్ చేసి, నిందితులను అదుపులోకి తీసుకున్నారుస్వాధీనం చేసిన వస్తువులుష నిషేధిత గంజాయి – 47 గ్రాములు. సెల్ ఫోన్లు – 02 (రెండు) మోటార్ సైకిల్ – 01 (AP-24-N-7872) నిందితులు పోతరెడ్డి పల్లి ప్రాంతం నుండి గంజాయి తెచ్చుకుని వినియోగం విక్రయం చేస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గంజాయి సంబంధిత అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు

## పోలీసు విధులకు ఆటంకం నలుగురు పై కేసులు నమోదు

**- గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్-**

**గజ్వేల్ డిసెంబర్ 29, తెలుగు వెలుగు**

పోలీసు విధులను అడ్డుకున్న నలుగురుపై కేసులు నమోదైన ఘటన సోమవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటుచేసుకుంది గజ్వేల్ సీఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 7 గంటల గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, సిబ్బందితో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి గజ్వేల్ పట్టణం తూప్రాన్ వై జంక్షన్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తుండగా పిట్ల నర్సింలు తండ్రి బాలయ్య ( 34 ) నివాసం అంకిరెడ్డిపల్లి, మండలం రాయపోల్,గట్ల మైపాల్ తండ్రి నారాయణ (29 )గ్రామం వీరానగర్, మండలం రాయపోల్ సిద్దాల రాజు తండ్రి పోచయ్య ( 30 )గ్రామం అంకిరెడ్డిపల్లి, మండలం రాయపోల్ పయ్యావుల గణేష్ తండ్రి సురేష్ (32 )గ్రామం మిరుదొడ్డి, పంచాయతీ సెక్రటరీ,అంకిరెడ్డిపల్లి




రాంసాగర్ పై నలుగురు నిందితులు విధులకు ఆటంకపరచి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించే అధికారం మీకు ఎక్కడిది ఇష్టం వచ్చినట్లు మాట్లాడి విధులకు ఆటంకపరిచినారు పై నలుగురు నిందితులపై గజ్వేల్ పట్టణ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా గజ్వేల్ ఎస్సై ప్రేమ్ దీప్ పై నలుగురి నిందితులపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు పై నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పోలీసు విధులకు ఆటంకపరిచిన ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల రక్షణ గురించే విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేయడం జరుగుతుందన్నారు

# గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్‌కు మీ సేవ నిర్వాహకుల శుభాకాంక్షలు



గీసుగొండ మండల సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వీరగోని రాజ్‌కుమార్ ని గీసుగొండ మండల మీ సేవ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలనకు సర్పంచ్ తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోట ప్రమోద్, మేకల యాకుబ్, దేవులపెల్లి మహేందర్, జనార్ధన్, చెర్ల రాజు, రఘు, నవ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన యువకుడు



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన ఉప్పరి గంగవ్వ అనే మహిళకి నడుము ఆపరేషన్ కోసం జగిత్యాలలోని ఓ ప్రైవేట్ దావఖానలో చేరగా డాక్టర్స్ ఏ పాజిటివ్ రక్తం అవసరం అని చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ని సంప్రదించడంతో రామాంజనేయులు మానాల గ్రామానికి చెందిన దుబ్బాక అమిత్ అనే యువకుడికి ఫోన్ చేసి అడగడంతో అమిత్ వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నాడు

# సెనతో సేనాని కార్యక్రమంలో భాగంగా ప్రేమే లక్ష్యం సేవే మార్గం

*జగిత్యాల జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ బేక్కం జనార్ధన్ మరియు జగిత్యాల జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు చింత సుదీర్ ఆధ్వర్యంలో రక్తదానం*



జగిత్యాల లో పలు సేవ కార్యక్రమంల్లో ముందుంటున్న యువతకు ప్రోత్సహాన్నీ అందిస్తున్న చింత సుదీర్ తమ సేవలను జనసేన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా నడుచుకునే విదంగా తీర్చిదిద్దాలని సెనతో సేనాని కార్యక్రమ%శీ%న్ని ప్రజల గుండెల్లో జనసేన గుర్తుండిపోయేలా పలు రక్తదానలు చేస్తూ మత శిశు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న డెలివరి మరియు గరసేంచి ఆపరేషన్ నిమిత్తం లక్ష్మి లక్షేటీపేట్ మరియు విజయలక్ష్మి క్రిష్టంపేట్ కి అత్యవసరాంగా ఓ పాజిటివ్ అజయ్ రక్తదాత మరియు బి పాజిటివ్ విష? రక్తదాతలను అందించి పెషేంట్ వారి ప్రాణాలకు అండగా నిలిచారు.

# 8వ కాలనీ 17వ డివిజన్లో పవర్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలు

**రామగుండం మునిసిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత**



రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాల మేరకు,
17వ డివిజన్ సంతోష్ నగర్‌లో స్ట్రీట్ లైట్ల కోసం ఏర్పాటు చేసిన 13 కొత్త కరెంట్ పోల్స్‌కు ఇప్పటివరకు పవర్ కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల లైట్లు అమర్చకపోవడంతో రాత్రి వేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ అంశాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా, వారి సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసి వెంటనే పవర్ కనెక్షన్ ఇచ్చి స్ట్రీట్ లైట్లు ప్రారంభించాలనే సూచన చేయడం జరిగింది. ప్రజల భద్రత, మౌలిక సదుపాయాల కోసం మా నిరంతర ప్రయత్నం. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు అనుము రాములు మరియు పాష పాల్గొని వినతిపత్రం అందజేశారు

# రెవెన్యూ సంఘ రాష్ట్ర పదవికి ఎన్నికైన తహసీల్దార్ రియాజుద్దీన్

**– గీసుగొండ మీ సేవ నిర్వాహకుల అభినందనలు**



గీసుగొండ మండల తహసీల్దార్ ఎండీ. రియాజుద్దీన్ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా, గీసుగొండ మండల మీ సేవ నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రియాజుద్దీన్ మరింత సేవాభావంతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోట ప్రమోద్, మేకల యాకుబ్, దేవులపెల్లి మహేందర్, జనార్ధన్, చెర్ల రాజు, రఘు, నవ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మారు పేర్ల సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో ప్రస్తావించిన రామగుండం ఎమ్మెల్యే .

రామగుండం: రామగుండంలో 1E800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటు ఏర్పాటు విషయంలో ఇటీవల మంత్రి వర్గంలో కేబినెట్ నిర?యం తీసుకోవడం గొప్ప విషయమని అసెంబ్లీ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. అయితే ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ప్రాంతానికి వీలైనంత తొందరగా వచ్చి ప్లాంటు ఏర్పాటుకు సంబంధించి శంకుస్థాపన చేయాలని ఆయన కోరారు. తద్వారా ఈ ప్రాంతంలో అర్హత కలిగిన యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. గౌడ కులస్తులకు ఉపాధి...రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి వల్ల గౌడ కులస్తులు ఉపాధి కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే చాలా వరకు గౌడ కులస్తులకు సంబంధించిన తాటి, ఈత చెట్లు పరిశ్రమల ఏర్పాటు కింద కనుమరుగయ్యాయని అన్నారు. అయితే వారి జీవనోపాధి కోసం సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల సమీపంలో ఉన్న ఖాళీ ప్రదేశాలను అప్పగిస్తే తాటి, ఈత వనాలను ఏర్పాటు చేయడం వల్ల వారికి జీవనోపాధి కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. మారుపేర్ల సమస్యలు



పరిష్కరించాలి...సింగరేణిలో గత కొంతకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల బాధితులకు సంస్థలో వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కార్మికుల వారసులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, వారికి సంబంధించిన విజిలెన్స్ ఎంక్వయిరీలు త్వరగా పూర్తిచేసి సంస్థలో ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పెద్దలను
కోరారు. విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ ఇవ్వాలి ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులకు సంబంధించి 50 ఏళ్ల వయసు నిండిన వారికి పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. సూక్ష్మ పనులు నిర్వహించే వారు కంటి సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా 50 ఏళ్లకే పెన్షన్లు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పుస్తె-మట్టలు తయారు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

# ఆర్.సి.ఎమ్ చర్చ్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్

**– బిషప్ జోసప్ రాజారావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు**



విజయవాడ తూర్పు నియోజకవర్గం స్టేల్లా కాలేజీ రోడ్డులోని మాతా టవర్స్ పక్కన గల ఆర్.సి.ఎం చర్చ్ ను సోమవారం ఎంపీ కేశినేని శివనాథ్ సందర్శించారు. బిషప్ జోసప్ రాజారావు వికార్ జనరల్ పాదర్ మువ్వల ప్రసాద్ చర్చ్ కు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛరే అందించి శాలువాతో ఆత్మీయ సత్కారం చేశారు
సమాజంలో మానవత్వం సహనం సౌహార్దాన్ని పెంపొందించడంలో చర్చిల సేవలు ఎనలేనివి ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేసే కార్యక్రమాలు అభినందనీయం రాబోయే నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో శాంతి ఆరోగ్యం సంతోషాన్ని నింపాలి అంటూ బిషప్ జోసప్ రాజారావు కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతూ పనిచేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ సేవా దృక్పథం ప్రశంసనీయం ఆయనకు దేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలి అంటూ బిషప్ జోసప్ రాజారావు ఆకాంక్షించారు అనంతరం బిషప్ జోసప్ రాజారావు తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు అనంతరం వీరిద్దరూ సమాజాభివృద్ధి యువతకు నైతిక విలువల బోధన సేవా కార్యక్రమాల విస్తరణ అంశాలపై కాసేపు చర్చించుకున్నారు ప్రజలకు మేలు చేసే ప్రతి కార్యక్రమానికి తన వంతు మద్దతు కొనసాగుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఊర్ల మోహనరావు ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్ చాట్ల రాజశేఖర్ డాక్టర్ సంకే విశ్వనాథం ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి మాజీ కార్పొరేటర్ ఇత్తడి నాగలక్ష్మీ టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో స్మశానవాటిక నిర్మించాలి

**– కాకతీయ కాలువ కట్ట రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకోండి**
**– జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ప్రజావాణిలో వినతి**

కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో తక్షణమే స్మశానవాటిక నిర్మించాలని, కాకతీయ కాలువ కట్ట రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతూ కాలనీ వాసులు సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చిందం నరసయ్య, కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్రలు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్.ఈ., ఈ.ఈ., మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు.

**30 ఏళ్లుగా స్మశానవాటిక లేక ఇబ్బందులు**

సుమారు 30 సంవత్సరాల క్రితమే ఏర్పడిన శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఇప్పటికీ స్మశానవాటిక లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో ఎవరైనా మరణిస్తే అంతిమ దహన సంస్కారాలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు, అధికారులను పలుమార్లు కోరినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

**కాకతీయ కాలువ ఒడ్డునే అంత్యక్రియలు**

తమ కాలనీలో మరణించిన వారి



అంతిమ సంస్కారాలను ఎల్ఎండీ కాకతీయ కాలువ ఒడ్డున నిర్వహించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఆ ప్రాంతాన్ని స్మశానవాటికగా వినియోగిస్తున్నప్పటికీ అక్కడ సరైన మౌలిక వసతులు, సదుపాయాలు లేవని పేర్కొన్నారు. ఈ కారణంగా మృతుల కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఇతర మతాల స్మశానవాటికలు, ఈద్గా సమీపంలోనే కాకతీయ కాలువ ఒడ్డునే ఇతర మతాలకు చెందిన స్మశానవాటికలు, ఈద్గా కూడా ఉన్నాయని గుర్తుచేశారు. తమ కాలనీ ప్రజలు వినియోగిస్తున్న స్థలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, స్మశానవాటికకు తగినంత స్థలాన్ని కేటాయించాలని కోరారు.

**కాలువ కట్ట రహదారి అభివృద్ధి చేయాలి**

కాకతీయ కాలువ కట్ట రహదారి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు చెందిన అంతిమ దహన సంస్కారాలకు వినియోగంలో ఉందని తెలిపారు. అలాగే ఆ పరిసర ప్రాంతాల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు, స్థానిక ప్రజలకు కూడా ఈ రహదారి కీలకమని పేర్కొన్నారు.
కట్ట రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# ఫిలదెలిఫియా ఎ.జి చర్చ్ ను సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్

**– రెవ. చార్లెస్ పి.జాకబ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ వద్ద వున్న ఫిలదెలిఫియా ఎ.జి చర్చ్ ను ఎంపీ కేశినేని శివనాథ్ సందర్శించారు చర్చ్ కు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు పుష్పగుచ్ఛరే అందించి రెవ చార్లెస్ పి.జాకబ్ రెవ.డా ఫిలిప్ పి.జాకబ్ ఆత్మీయంగా స్వాగతం పలికారు సమాజంలో శాంతి ఐక్యత సేవా భావాన్ని పెంపొందించడంలో చర్చిల పాత్ర ఎంతో కీలకమైనది ఫిలదెలిఫియా ఎ.జి చర్చ్ చేస్తున్న సేవలు అభినందనీయం రానున్న నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం శాంతి సమృద్ధిని తీసుకురావాలి అంటూ రెవ చార్లెస్ పి జాకబ్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఫిలదెలిఫియా ఎ.జి చర్చ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన సహకారం వుంటుందన్నారు ప్రజా ప్రతినిధిగా ఎంపీ కేశినేని శివనాథ్ అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరిస్తూ సామాజిక ఐక్యతకు కృషి చేయడం ఆనందంగా ఉంది ఆయనకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అంటూ రెవ చార్లెస్ పి.జాకబ్ ఆకాంక్షించారు అనంతరం రెవ చార్లెస్ పి జాకబ్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ నాయకులు ఇత్తడి చార్లెస్ చాట్ల రాజశేఖర్ ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహా చౌదరి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణారావు గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ శాప్ డైరెక్టర్ సంతోష్ కుమార్ రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ బేవర సాయి సుధాకర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ తెలుగు యువత ఐటిడిపి అధ్యక్షులు పైడిమాల సుభాషిణి ఆర్.మాధవ ఎమ్.చైతన్య నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ క్లస్టర్



ఇన్చార్జ్ సుబ్బారెడ్డి 45వ డివిజన్ ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి షేక్ సుభానీ డివిజన్ సీనియర్ నాయకులు మైలవరపు కృష? పూల కాంతారావు డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య బడుగు వెంకన్న కుంచం దుర్గారావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు

తెలుగు-వెలుగు
మంగళవారం డిసెంబర్ 30 2025

# వర్కింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టుల సంక్షేమమే టియుడబ్ల్యూజే ధ్యేయం!

- 252 జీవోపై అపోహాలు వద్దు.
- మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి పై నిందలు తగదు!
- సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

వర్కింగ్ జర్నలిస్టులు అందరితో పాటు డెస్క్ జర్నలిస్టులందరికీ కూడా బస్ పాస్ లతో సహా, ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తిస్తాయని టీయూడబ్ల్యూజే (ఐ జేయు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష? ప్రసాద్, ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. ఈ విషయంలో కొంతమంది అనేక అనుమానాలు, అపోహాలు కల్పిస్తున్నారని వారు సోమవారం పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, అభివ ృద్ధి విషయంలో తమ సంఘం ఏనాడు కూడా వెనకడుగు వేయలేదని, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం చేస్తున్నామని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి
స్పష్టం చేశారు. తమ సంఘం మడమ తిప్పని పోరాటం చేయడం వల్లనే, గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు వచ్చిన సంగతిని మరిచిపోరాదని ఈ సందరరేగా గుర్తు చేశారు. అంతేకాకుండా బస్సు పాసులను అందరికీ ఇచ్చే విధంగా క ృషి చేసింది కూడా తమ సంఘమేనని వివరించారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు లు మంజూరు చేయించింది కూడా తమ సంఘమేనని వెల్లడించారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా క ృషి చేసిన సంగతి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ తెలుసునని యాదగిరి పేర్కొన్నారు. 252 జీవో ద్వారా 13 వేల మందికి అక్రిడేషన్ కార్డులు తగ్గుతాయని పూర్తిగా అవాస్తవమని అన్నారు. కొందరు పనిగట్టుకొని చేస్తున్నందుకు ప్రచారాన్ని విజ్ఞులైన జర్నలిస్టులు ఖండించాలని కోరారు. 13వేల కార్డులు తగ్గుతాయని ఏ రకంగా లెక్క వేశారో అని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బస్సు పాసులు పనిచేసేందుకు గతంలో పోరాటం చేశామన్నారు. అంతే కాకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తన సంఘం రాష్ట్ర నాయకులు భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు. గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేందుకు క ృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డుతో పాటు ఇతర సంక్షేమ పథకాలను వర్తింపజేసేలా క ృషి చేస్తామన్నారు. అదేవిధంగా నానాటికి జర్నలిజంలో అడుగంటుతున్న విలువలను పెంపొందించేందుకే కొన్ని కట్టుదిట్టమైన నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 252 జీవోను తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ఉనికి చాటుకోవడానికి కొన్ని సంఘాలు, డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందంటూ గగ్గోలు పెడుతున్నాయని బండారు యాదగిరి అన్నారు. అబద్దాలు, కల్పితాలతో కొందరు చేస్తున్న అపోహాలు నమ్మవద్దని జర్నలిస్టులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డులు ఎంతవరకు పని చేశాయో..?దానికి కారణం ఎవరన్నది ప్రతి జర్నలిస్ట్ కు తెలుసునన్నారు. జర్నలిస్టులను తీవ్ర నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలే నేడు జర్నలిస్టులకు మేలు జరుగుతోందంటే ఓర్చుకోలేకనే రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారని యాదగిరి ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే పోరాటం చేసే ఏ సంస్థలకైనా, ఏ సంఘాల కైనా టియుడబ్ల్యూజే మద్దతు ఉంటుందని, అయితే ఆ పోరాటం సహేతుకమైనది అయి ఉండాలన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా చేయడమే టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రెడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3వేల అక్రెడిటేషన్ లను 12వేలకు పెంచిన ఘనత తమ సంఘానిదేనన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు , పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు. కార్డుల సంఖ్య ముఖ్యం కాదని, ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో, వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారంటూ, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని



విమర్శించడం సరైంది కాదన్నారు. కట్టుదిట్టమైన నిబంధనలతో 252 జీవో ను తెచ్చారని ఆయన పేర్కొన్నారు. అక్రెడిటేషన్ కార్డులతో రిపోర్టర్లకు, డెస్క్ జర్నలిస్టులకు ఇంతకాలం ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని చెప్పారు. కనీసం ఇప్పుడైనా సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి పెంచి, అక్రెడిటేషన్, మీడియా కార్డులు పొందే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రయోజనాలు చేకూర్చేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 252 జిఓ లో ఉన్న కొన్ని లోటు పాట్లను తమ సంఘ పెద్దలు గుర్తించినారని, వాటిని సవరించేందుకు ప్రభుత్వ ద ృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన స్పష్టం చేసారు. ఏది ఏమైనా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు, మీడియా కార్డులు అందించేందుకు తమ సంఘం తీవ్రంగా క ృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల కమిషనర్ కార్యాలయం ముందు రెండు వేల మంది జర్నలిస్టులతో నిర్వహించిన మహా ధర్నాతో ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన జీవో జారీ చేసిందన్నారు. తమ సంఘ జాతీయ నాయకుడిపై దుష్ప్రచారం చేస్తూ అలజడి స ృష్టించడం సహించరానిదని బండారి యాదగిరి పేర్కొన్నారు.

## అత్యక్రియలకు హాజరై మరియు యాక్సిడెంట్లో మరణించిన వారి కుటుంబాలకు పరామర్శించి ఓదార్చిన పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



ఈరోజు నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటిపల్లి నారాయణ అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగ్రామం కి వెళ్లి మ ృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అలాగే జూకర్ శివారు రోడ్డు విస్తరణ పనులు కల్వర్టు గుంతలో పడి మరణించిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు నర్సాపూర్ జిన్నా మల్లేష్(24), జిన్నా మహేష్(18), ఆవుటి నరసింహులు(27) వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం ఉండాలని అండగా ఉంటామని తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే గారి సోదరుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి గారూ.. వారితో మాజీ ఎంపిటిసి లు పండర్ రెడ్డి. ముంతాజ్. నరసింహారెడ్డి పండరి. తదితరులు పాల్గొన్నారు

## మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్ .

ఆర్థిక సహకారం అందజేసిన మాద్రి BRS పార్టీ నాయకులు ప్రిథ్వీరాజ్





లిపటాన్‌చెరు పట్టణ పరిధిలోని టాటా మోటార్స్ సమీపంలో గుర్తుతెలియని వ ృద్ధుడు పడి ఉండటం చూసిన స్థానికులు 108 సాయంతో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించిన ఆ వ ృద్ధుడికి కుటుంబ సభ్యులు ఎవరూ లేని పరిస్థితిలో అంత్యక్రియల నిర్వహణకు %వీణ=% ఫౌండేషన్ ను సంప్రదించారు. సమాజసేవలో ఎప్పుడూ ముందుండే %వీణ=% ఫౌండేషన్ ఎంతోమంది అనాధులకు కుటుంబంగా నిలుస్తూఈ వ ృద్ధుడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి, %వీణ=% ఫౌండేషన్ సహకారంతో గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది.

## గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ మేడారంకి నష్టపరిహారం చెల్లించాలి

- సిద్ధబోయిన సురేందర్ అధ్యక్షులు




శ్రీ సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో గిరిజన నిరుద్యోగులు మరియు యువత స్వయం ఉపాధి కొరకు గిరిజన మత్స్య సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నం.ఎం.ఎల్.జి -14) సభ్యులు లక్ష చేప పిల్లలను కొనుగోలు చేసి గుండ్లమడుగు (కొంగలమడుగు) చెరువులో పెంచడం జరుగుతుంది. సమ్మక్క సారలమ్మ మహా జాతర విస్తరణలో భాగంగా గుండ్లమడుగు చెరువు కరకట్టను అధికారులు తెంపడం జరిగింది. మా సంఘమునకు, ఐబీ అధికారాలు మరియు అటవీ శాఖ అధికారులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే చెరువు కరకట్టను తెంపడం వల్ల చేప పిల్లలు చెరువు నుంచి బయటకు వెళ్లి పోయాయి. దీని వల్ల యువతకు ఉపాధికి నష్టం జరిగింది. కనుక ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి అవకాశాలు లేనందున మా మత్స్య సహకార సంఘానికి నష్ట పరిహారం కల్పించాలని సమీక ృత గిరిజన అభివ ృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గారిని కలిసి విజ్ఞప్తి చేస్తూ చెరువు కరకట్ట నూతన నిర్మాణం చేయాలని కోరినారు.

## ముక్కోటి ఏకాదశి దర్శనం ఎంతో అదృష్టం

తిరుపతి తర్వాత రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కిచ్చన్న పల్లి గ్రామం



తిరుపతి తర్వాత తెలంగాణలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. ఆ ఊరు ఎక్కడ అంటారా.. మన అందోల్ మండలం కిచ్చనపల్లి గ్రామంలోని ఆలయమే అని చెప్పవచ్చు.
సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం పరిధిలోని కిచ్చన్నపల్లి గ్రామంలో కొలువై ఉన్న పురాతన ఆలయాలకు ముక్కోటి ఏకాదశి నాడు ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఈ ప్రాంతంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతాయి. ఈ సందరరేగా ఆమె పూజారి మాట్లాడుతూ.. తిరుపతి తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన చరిత్ర ఈ ఆలయానికి ఉందని అన్నారు. కిచ్చన్న పల్లి గ్రామానికి కిచ్చన్న గ్రామస్తుడు ఈ ఆలయ నిర్మాణానికి చేసిన క ృషి ఫలితమే.. నేడు కిచ్చన్నపల్లి క్షేమంగా పిలవబడుతుందని అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ఇక్కడి వైష?వ ఆలయాలలో ఉత్తర ద్వారం (వైకుంఠ ద్వారం) ద్వారా భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఈ రోజున ఉత్తర ద్వారం గుండా స్వామిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ పవిత్ర దినాన శ్రీమహావిష?వు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో కలిసి భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందుకే దీనిని 'ముక్కోటి' ఏకాదశి అంటారు.
కిచ్చన్నపల్లి సమీపంలోని ఆలయాలలో తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అలంకరణలు,ప్రత్యేక అర్చనలు నిర్వహించడం నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ రోజున భక్తులు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రి హరినామ స్మరణతో జాగరణ చేయడం వల్ల అపరిమితమైన పుణ్యఫలం లభిస్తుందని ఆలయ పూజారి లక్ష్మణ చర్య అన్నారు.
బైట్:- పూజారి (లక్ష్మణ చారి)

## అభివృద్ధి విషయంలో హామీలు కాదు.. పనులే నా లక్ష్యం

- నేరేడిగుంట సర్పంచ్ ఒగ్గ సాయికిరణ్ యాదవ్





ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దత్తత గ్రామమైన ఆందోల్ మండలం నేరేడిగుంట గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థులపై చిన్న వయసులోనే భారీ మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఒగ్గ సాయికిరణ్ యాదవ్ గెలుపొంది ఆ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ కి 40 ఏళ్ళుగా ఉన్న చరిత్ర.. కాంగ్రెస్ కంచుకోట ను బద్దలు కొట్టాడు. ఎన్నికల్లో విజయభేరి మోగించిన పక్షం రోజుల్లోనే తొలి అభివ ృద్ధి కార్యక్రమంగా సోమవారం నేరేడిగుంట , మక్తగూడెం గ్రామ పరిధిలో సోలార్ దగ్గర నుండి ఆటో స్టాండ్ వరకు ఉన్న ప్రధాన రోడ్డుకు ఇరువైపులా అధికంగా పెరిగిన చెట్లను పూర్తిగా తొలగించి శుభ్రం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలు చెప్పిన సమస్యల పట్ల వెంటనే స్పందించిన సర్పంచ్ ఒగ్గ సాయికిరణ్ తన గ్రామ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా భారీగా చెట్లు పెరగడం వల్ల గ్రామ ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న వినతులతో ఆ కార్యక్రమానికి సైతం ఇచ్చిన మాట ప్రకారం వాటిని శుభ్రం చేయించారు. ప్రజల భద్రత, సౌకర్యం క్రమబద్ధమైన రహదారుల కోసం బాధ్యతాయుతమైన నిర?యం తీసుకోవడంతో గ్రామ ప్రజలు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా సర్పంచ్ సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ..గ్రామ ప్రయోజనం, ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా గ్రామాన్ని గ్రామ ప్రజల సహకారంతో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా అని ఈ సందరరేగా ఆయన అన్నారు.

## విషాదాంతంగా మారిన విహారయాత్ర



గోవా విహారయాత్రకు వెళ్లిన యువకులు రోడ్డు ప్రమాదంలో మ ృతి చెందారు. నర్సాపూర్ పట్టణానికి చెందిన పలువురు 15 మంది యువకులు మూడు కార్లలో గోవా విహారయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సోలాపూర్ వద్ద కారు బోల్తా పడడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో రిహాన్, పవన్ కుమార్ అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే మ ృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలైనట్లు బంధువులు తెలిపారు.

తెలుగు-వెలుగు

మంగళవారం డిసెంబర్ 30 2025

# ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రంగరవేణి లక్ష్మణ్ నూతన నియామకం.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 29**



ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సిద్ధి సంపత్ , ముదిరాజ్ లకు అందిస్తున్న సేవలను గుర్తించి కరీంనగర్ టౌన్ లోని వావిలాలపల్లికి చెందిన,రంగరవేణి లక్ష్మణ్ ని మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపధ్యక్షులుగా నియమించడం జరిగింది. రంగరవేణి లక్ష్మణ్ మాట్లాడుతూ ముదిరాజులకు ఎక్కడ అన్యాయం జరిగిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా తమ పోరాటాలు ఉంటాయన్నారు. ముదిరాజుల ఐక్యతకు అభ్యున్నతికి, రాజకీయ ఎదుగుదలకు తోడ్పడుతా అన్నారు. జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియమించినందుకు జిల్లా అధ్యక్షులు సిద్ధి సంపత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్, జిల్లా కమిటీ ముదిరాజ్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**– షటిల్ నీంజాస్ క్లబ్ పోటీలకు విశేష స్పందన**



హుజురాబాద్ క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో ఆదివారం ‘షటిల్ నీంజాస్ క్లబ్’ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా షటిల్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు మీస తిరుమలేష్ స్పాన్సర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా సింగిల్స్ విభాగంలో మొత్తం 15 రౌండ్ల పాటు సాగిన పోరులో క్యాస వాగ్మి వర్ధన్ అద్భుత ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచాడు. భరద్వాజ్ రన్నరప్‌గా రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. అనంతరం జరిగిన డబుల్స్ పోటీల్లోనూ క్రీడాకారులు సత్తా చాటారు. 7 రౌండ్ల పాటు సాగిన ఈ పోటీల్లో క్యాస వాగ్మి వర్ధన్ – వశి జోడి విన్నర్స్‌గా నిలవగా, ఆశిష్ – రాహుల్ జోడి రన్నరప్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లకు బానిసలై శారీరక శ్రమకు దూరమవుతున్నారని, ఇలాంటి తరుణంలో క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. పోటీలను నిర్వహించిన క్లబ్ సభ్యులను, స్పాన్సర్ చేసిన తిరుమలేష్‌ను, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను పలువురు అభినందించారు.

## కమాన్పూర్ గ్రామ మిత్ర యూత్

**– వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ నియామకం**



**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 29**

కమన్ పూర్ గ్రామ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ చైర్మన్ ఆరె సుమన్ గౌడ్ నేతృత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా బూస అరవింద్, ప్రధాన కార్యదర్శి మేడి రాజుకుమార్, ఉపాధ్యక్షులు బోనాల మహేష్ , సంయుక్త కార్యదర్శి జినుక కుమార్ , కోశాధికారి కుంట లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె సుమన్ గౌడ్ చేతుల మీదగా నియామక పత్రం అధ్యక్షులు బుస అరవింద్ కి ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జినుక సంపత్, బూస సంతోష్ , యువ శక్తి యూత్ అధ్యక్షులు ఎనుమట్ల బాబు, మెరుగు మల్లేశం, పంజాల సంతోష్, జిత్తవేణి సంతోష్, కోడిమాల సాగర్, అరిగెల రాకేష్, రుద్ర సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు కృషిచేసిన, అధికారులకు రివార్డులు.

**తెలుగు వెలుగు , ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 29,2025)**



ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో ప్రభుత్వ నిషేధిత గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ , నితిక పంత్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో, గంజాయి సాగు, అక్రమ రవాణా నిరోధానికి కృషి చేసిన అధికారులకు ,సిబ్బందికి నగదు రివార్డులు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ , మాట్లాడుతూ, సమాజానికి ముప్పుగా మారుతున్న గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనలో జిల్లా పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కూడా ఇదే విధమైన అంకితభావం, చిత్తశుద్ధి, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ గంజాయి రహిత జిల్లాగా ఆసిఫాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

# జమ్మికుంట మున్సిపల్‌లో ఏసీబీ దాడులు:

**– వ్యక్తిగత అవినీతి వ్యవస్థలోనే ‘చేతివాటాల నెట్‌వర్క్’ అనుమానాలు**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 29**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చోటుచేసుకున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మెరుపు దాడులు, ఒకరిద్దరు అధికారుల చర్యలకే పరిమితమా? లేక మున్సిపల్ వ్యవస్థ మొత్తం ‘చేతివాటాల నెట్‌వర్క్’గా మారిందన్న అనుమానాలే ఈ దాడులకు కారణమా? అన్న చర్చ ఇప్పుడు పట్టణమంతా సాగుతోంది. సాధారణ తనిఖీలకంటే భిన్నంగా, గంటల తరబడి సాగిన సోదాలు చూస్తే లోతైన అవినీతి ఆరోపణలే ఏసీబీని ఈ స్థాయిలో అప్రమత్తం చేశాయన్న అభిప్రాయం బలపడుతోంది.




ముఖ్యంగా ఫైళ్ల కదలికే లంచంపై ఆధారపడి ఉందన్న ఆరోపణలు ఏసీబీ దృష్టికి వెళ్లినట్లు తెలుస్తోంది. చిన్న పనైనా సరే “ఎవరి ద్వారా వెళ్తే పని అవుతుంది?”, “ఎంత ఖర్చు పెడితే ఫైల్ ముందుకు కదులుతుంది?” అన్న చర్చ మున్సిపల్‌లో సాధారణమైపోయిందన్న ఫిర్యాదులు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఇదే నేపథ్యంలో, వ్యక్తిగతంగా లంచం తీసుకునే అధికారులు మాత్రమే కాకుండా, మధ్యవర్తులు, ప్రైవేట్ ఏజెంట్ల పాత్రపైనా ఏసీబీ నిఘా పెట్టినట్లు సమాచారం.

టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతుల పేరుతో డిమాండ్లు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం, నోటీసులు ఇచ్చి మళ్లీ ఉపసంహరించుకోవడం వెనుక పెద్ద మొత్తాల్లో చేతివాటాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. కొందరి నిర్మాణాలకు వెంటనే అనుమతులు, మరికొందరి ఫైళ్లు మాత్రం నెలల తరబడి డ్రాయర్‌ల్లోనే మగ్గుతున్నాయన్న విమర్శలు స్థానికుల నుంచి వస్తున్నాయి.

అదే విధంగా రెవెన్యూ విభాగంలో పన్నుల సవరణలు, బకాయిల తగ్గింపు, ట్రేడ్ లైసెన్సుల మంజూరు వంటి అంశాల్లోనూ “డబ్బు లేకుండా పని జరగదు” అన్న వాతావరణం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కోణంలోనే సంబంధిత రిజిస్టర్లు, ఫైళ్లు, డిజిటల్ రికార్డులను ఏసీబీ అధికారులు సమగ్రంగా పరిశీలిస్తున్నారని తెలుస్తోంది.

అత్యంత కీలకంగా కాంట్రాక్టు పనుల బిల్లుల చెల్లింపుల్లో ‘కమీషన్ సంస్కృతి’ నెలకొని ఉందన్న ఆరోపణలే ఈ దాడులకు ప్రధాన బీజమని పలువురు భావిస్తున్నారు. పనులు పూర్తికాకముందే బిల్లులు పాస్ కావడం, నాణ్యత లోపించినా కొలతల పుస్తకాలలో సరిగా చూపించడం, బిల్లులు విడుదల చేయడానికి నిర్దిష్ట శాతం లంచం డిమాండ్ చేయడం వంటి అంశాలపై ఏసీబీ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఎంబీలు, వర్క్ ఆర్డర్లు, చెక్ లిస్టులు, చెల్లింపుల వివరాలను అధికారులు క్షుణ్ణంగా క్రాస్ చెక్ చేస్తున్నారు.

దాడుల సమయంలో మున్సిపల్ కార్యాలయాన్ని పూర్తిగా సీజ్ చేయడం, ఎవరినీ లోపలికి బయటికి అనుమతించకపోవడం చూస్తే ఆధారాలు నశించకుండా, లావాదేవీల జాడ మాయం కాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. కంప్యూటర్ల హార్డ్‌డిస్క్‌లు, ఫోన్ కాల్ రికార్డులు, వాట్సాప్ చాట్లు వంటి డిజిటల్ ఆధారాలనూ పరిశీలించే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

ఇదిలా ఉండగా, ఒకరి కంటే ఎక్కువ మంది అధికారులు ఈ ‘చేతివాటాల వ్యవహారంలో’ పాత్రధారులై ఉండొచ్చన్న అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకరిద్దరిపై చర్యలతో ఈ వ్యవహారం ముగియదని, అవసరమైతే మరింత లోతుగా విచారణ జరిపి పైస్థాయి అధికారుల వరకూ దర్యాప్తు వెళ్లే అవకాశముందని స్థానికంగా చర్చ జరుగుతోంది.

మున్సిపల్ కార్యాలయం వద్ద గుమిగూడిన ప్రజలు, “ఇన్నాళ్లుగా నలుగురికే లాభం చేకూర్చిన వ్యవస్థను ఏసీబీ బద్దలు కొట్టాలి”, “చిన్న పనికీ లంచం అడిగే పరిస్థితికి శాశ్వత ముగింపు కావాలి” అంటూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏసీబీ తనిఖీలు ముగిసిన తర్వాత బయటపడే నిజాలు జమ్మికుంట మున్సిపల్ పాలనలో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మొత్తానికి, ఈ ఏసీబీ దాడులు ‘చేతివాటాల అనుమానాలు’ అనే కోణంలో మాత్రమే కాదు, మున్సిపల్ వ్యవస్థలో అవినీతి ఎంత లోతుగా వేర్లు వేసిందన్న దానికి అద్దంపడే ఘటనగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. పూర్తి వివరాలు, ఎవరి పాత్ర ఎంతవరకు ఉందన్నది తనిఖీలు పూర్తైన అనంతరం ఏసీబీ ఉన్నతాధికారుల అధికారిక ప్రకటనతో స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది.

# అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్... ప్రజా రక్షణే లక్ష్యం

– నూతన సంవత్సర వేడుకలకు డీజే లకు అనుమతి లేదు
– పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి
– ఖని పరిధిలో కట్టుదిట్టమైన పోలీస్ నాకాబంది

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 29:**

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ బి.రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణ లో గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని 5 ఇంక్లైన్, విటల్ నగర్, తిలక్ నగర్ డౌన్, తిలక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్ నగర్, సంతోష్ నగర్, ద్వారకా నగర్ ప్రాంతాలలో సీఐ-02,ఎస్ ఐ 12, సిబ్బంది-100 మంది తో ఒకేసారి నేర నియంత్రణ ముందస్తు చర్యలు భాగంగా నాకాబంది నిర్వహించి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ వాహన తనిఖీల్లో పెద్దపెల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ స్వయంగా పాల్గొని వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అక్రమ రవాణా, ప్రభుత్వ నిషేధిత పదార్థాలు రవాణా, అనుమానిత వ్యక్తుల కట్టడి, నేరాల



నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలను అరికట్టడానికి, నేరాలకు దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు, అనుమానితులు, దొంగిలించబడిన వస్తువులు, సరైన పత్రాలు లేని వాహనాలను పట్టుకోవడానికి, భాగంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేయడంతో పాటు, దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు వంటి ఇతర నేరాలను నివారించేందుకు ఈ తనిఖీలు నిర్వహించారు. నాకాబందీ సమయంలో అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను ఆపి సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వంటి ధ్రువ పత్రాలను పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేని వారు, వాహన ధ్రువ పత్రాలు లేని వారిపై పోలీస్ అధికారులు కేసులు నమోదు చేసి, 80 ద్విచక్ర వాహనాలు, 06 ఆటో లు, 03 కార్లు లకు జరిమానా విధించి వారికి రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వాహనదారుల వివరాలు, వారు వెళ్లే ప్రదేశం వివరాలు, వాహనాలలో ఉన్న వారి వివరాలు తెలుసుకోవడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధానికి సంబంధించి ఈ నాకాబంధి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్ని డీసీపీ తెలిపారు. ఈ ప్రక్రియను నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31 రోజు కూడా నిర్వహించడం జరుగుతుంది అని, 10 గంటల తరువాత స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, నూతన సంవత్సర వేడుకలు వారి వారి కుటుంబ సభ్యులతో ఇంట్లో జరుపుకోవాలని, అనవసరంగా రోడ్లపైకి వచ్చి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించే లాగా ప్రవర్తించడం చేస్తే చట్టబడమైన కఠిన చర్యలు తప్పవని యువత తాత్కాలిక ఆనందాల కోసం తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలాంటి తనిఖీలు మరింత కఠినంగా కొనసాగిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని డీసీపీ విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసి డ్రైవర్ పై కేసును పునః సమీక్షించండి.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి పత్రం!

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 29, 2025)**

ఆసిఫాబాద్ ఆర్టీసి డ్రైవర్ రామారావు గారిపై పెట్టిన కేసును పునరాలోచించి, పునః సమీక్షించి కేసుఎత్తివేయాలని అలాగే బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ సోమవారం రోజున జిల్లా ఎస్పీ నితికా పంత్ కు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ,ఏఐటీయూసీ, కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఏ ఐ టీ యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, ఎఫ్ సి ఐ బోర్డ్ సభ్యులు పులగం తిరుపతి లు మాట్లాడుతు ఆసిఫాబాద్ ఆర్టీసి డిపో డ్రైవర్ పై పెట్టిన కేసును పునరాలోచించి వెంటనే ఎత్తివేయాలని అలాగే రామారావుకు బేషరతుగా బెయిల్ మంజూరు



చేయాలని అన్నారు. అలాగే ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే రామారావు గారిపై నాన్ న బెయిలబుల్ కేసు నమోదు చేశారని అన్నారు. ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వహించిన కారణంగానే ,ఆసిఫాబాద్ డిపో మేనేజర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఆర్టీసీ అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. 23.12.2025 రోజున రెబ్బెన మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సును వెనుక భాగంలో ఢీకొని బొలెరో డ్రైవర్ చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవి,టీ జి ఎస్ ఆర్ టి సి (ఏ ఐ టీ యు సి)డిపో ప్రెసిడెంట్ అశోక్,కార్యదర్శి మోహన్ బాబు,రామారావు గారి భార్య శారద మరియు వారి కుటుంబ సభ్యులు తో పాటు ఆర్టీసీ కార్మికులు ప్రవీణ్,గోపి కృష్ణ, తిరుపతి, రాజలింగ్, వెంకటేష్,విలాస్,తోపాటు తదితరులుపాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం

**తెలుగు వెలుగు కరీంనగర్,డిసెంబర్29**

తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాని ఆదివారం మండల సర్పంచుల ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా తాట్ల తిరుపతి, గౌరవ సలహాదారురాలిగా సురం స్వప్న మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మామిడి మమతా సతీష్, కనకం లక్ష్మి కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆవుదుర్తి రామకిషన్, కోశాధికారిగా గోదరి శోభారాణి రవి, కార్యదర్శిగా పిస్క సౌజన్య కృష్ణ కిషోర్, దుర్గం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, గుజ్జుల శ్వేత ప్రణీత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇకపోతే పెద్దపల్లి మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలిగా తలారి స్వప్న-సాగర్ (అందుగులపల్లి) రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం జరిగిన సమావేశంలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకు ఫోరం కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా గుమ్మడి సోని విజయ్ (రాగినేడు), ఉపాధ్యక్షులుగా గున్నాల రాములు (కనగర్తి), కేశవేని అశోక్ యాదవ్ (మూలసాల), గుర్రం శ్రీధర్ (మారేడుగొండ), వంగ అనిల్ (భోజన్నపేట), పాలేటి వెంకటేష్ యాదవ్ (గౌరెడ్డిపేట), ప్రధాన కార్యదర్శులుగా గాజుల ప్రవీణ్ కుమార్ (కాపులపల్లి), కొండ శ్రావణ్ కుమార్ (రంగాపూర్), సిలారపు శ్రీనివాస్ (కొత్తపల్లి), కార్యదర్శులుగా మిట్టపల్లి వెంకటేష్ (పెద్దబొంకూర్) సుద్దాల స్రవంతి వెంకటేష్ (అప్పన్నపేట), బీటి అశోక్ (కుర్మపల్లి), తొగరి రాజేశం (గుర్రాంపల్లి), సంయుక్త కార్యదర్శులుగా పర్స లక్ష్మి-శంకరయ్యయాదవ్ (పెద్దకల్వల), బోయిని ఓదెలు (గోపయ్య పల్లి), కోశాధికారిగా పంబాల రాజు యాదవ్ (బొంపల్లి), సహాయ కార్యదర్శి గా కలవేని అనూష (ముత్తారం), మడుపు జయలక్ష్మి (రాంపల్లి)ని ఎన్నుకున్నారు.

# జమ్మికుంటలో లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 29**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి భవన్ వేదికగా 29-12-2015 రోజున లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘానికి సంబంధించిన నూతన రాష్ట్ర అధ్యక్ష కార్యవర్గం ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చర్మకార వృత్తిదారుల హక్కులు, సంక్షేమం, ఉపాధి పరిరక్షణ, లెదర్ పార్క్ సాధన వంటి కీలక లక్ష్యాలతో పని చేస్తున్న ఈ సంఘానికి ఈ ఎన్నికలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఈ సందర్భంగా నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి కరీంనగర్ జిల్లా తో పాటు ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో చర్మకార ఉత్పత్తిదారులు, సంఘ నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు. చర్మకార వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముడి సరుకు కొరత, మార్కెటింగ్ లో ఇబ్బందులు, ప్రభుత్వ ప్రోత్సాహం లోపించడం వంటి అంశాలపై



సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది.

సర్వసమ్మతితో నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా మోతె స్వామి ఎన్నికయ్యారు. చర్మకారుల సమస్యలపై దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న నాయకుడిగా మోతె స్వామికి సంఘంలో విశేష గౌరవం ఉండటంతో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాచర్ల దశరథం,

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మారపల్లి పోశెట్టి,

ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి విజయకుమార్ ఎన్నికయ్యారు.

అలాగే సంఘ నిర్వహణను మరింత బలోపేతం చేయడానికి

కార్యదర్శులుగా వంతడుపుల కొమరయ్య, కన్నూరి సురేష్, కొండేలపు రాము,

సహాయ కార్యదర్శులుగా శనిగారపు శ్రీనివాస్, మోతె సారయ్య, జీడి



సాంబయ్య,

ప్రెస్ ఇంచార్జ్‌గా ఇమ్మడి రాజు,

ప్రచార కార్యదర్శులుగా కాంపల్లి సంపత్, బొజ్జపెల్లి నర్సింగ్, అసంపల్లి రాయమల్లు,

కార్యవర్గ సభ్యులుగా బచ్చలి రాజనర్సు, యు. రాఘవులు, బుంగ ప్రకాష్‌లను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, లెదర్ పార్క్ సాధన లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని, చర్మకార ఉత్పత్తిదారులకు గౌరవప్రదమైన ఉపాధి, న్యాయమైన ధరలు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. అలాగే చర్మకార వృత్తిదారులకు రుణాలు, శిక్షణ కేంద్రాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందేలా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ రాష్ట్ర అధ్యక్షులు పోతూరి రమేష్ (రుక్మాపూర్) గారికి సంఘం తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అనుభవం, మార్గదర్శకత్వం లేకపోతే ఈ ఎన్నికలు ఇంత సజావుగా జరగేవి కావని పలువురు నాయకులు పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మారపల్లి మొగిలయ్య, ఎంపీ%-%ఎమ్మెల్యే కాంటెస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దాసరి రామస్వామి అభినందనలు తెలిపారు. చర్మకారుల అభ్యున్నతే లక్ష్యంగా నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. మొత్తంగా జమ్మికుంటలో జరిగిన ఈ ఎన్నికలు చర్మకార ఉత్పత్తిదారుల ఐక్యతకు, లెదర్ పార్క్ సాధన ఉద్యమానికి కొత్త ఊపునిచ్చిన చారిత్రక ఘట్టంగా నిలిచాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# రజక జర్నలిస్టులకు ఆత్మీయ సన్మానం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 29:**



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సంయుక్త కార్యదర్శులుగా రజక జాతికి చెందిన మామిడి అశోక్, పైడాకుల బిక్షపతిలు ఇటీవల ఎన్నికైన నేపథ్యంలో రజక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సోమవారం తిలక్‌నగర్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్‌లో గోదావరిఖని రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రజక జాతికి చెందిన జర్నలిస్టులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నేతలు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజాభివృద్ధికి ముఖ్యపాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. రజక జాతికి చెందిన పాత్రికేయులు పదవులు దక్కించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన పైడాకుల బిక్షపతి, మామిడి అశోక్‌లకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రెస్‌క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజం, ప్రజల కోసం మరింత నిబద్ధతో పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవిందర్, వడ్లూరి దేవయ్య, ములుకుంట్ల రాజేశం, దామనపల్లి రాజేశం, పైడి రాజయ్య, ముక్కెర శ్రీనివాస్, తిరుపతి, ఎలబోతారం సదానందం, బిజ్జిగిరి వెంకటరాజం, మామిడి మహేందర్, తోటపల్లి శ్రీనివాస్, పసునూటి రాజేందర్, నగునూరి రాజేశం, పైతరి సురేష్, కొల్లూరి గోపాల్, నడిగొట్టు పోశం, సూరి శంకర్, కంచర్ల సారయ్య, పోలంపల్లి సారయ్య, గుండ్రాతి నారాయణ, కాసర్ల సురేష్, పైండ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఖని రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 29:**



రామగుండం కార్పొరేషన్ గోదావరిఖని రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం తిలక్‌నగర్‌లోని విశ్వం ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోదావరిఖని రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాగుల రవిందర్, కార్యనిర్వహణ అధ్యక్షులు, కోశాధికారి వడ్లూరి దేవయ్య, సలహాదారులుగా ములుకుంట్ల రాజేశం, దామనపల్లి రాజేశం, ఉపాధ్యక్షులు పైడి రాజయ్య, ముక్కెర శ్రీనివాస్, తిరుపతి, సహాయ కార్యదర్శి ఎలబోతారం సదానందం, ప్రధాన ప్రచార కార్యదర్శి బిజ్జిగిరి వెంకటరాజం, ప్రచార కార్యదర్శి మామిడి మహేందర్, కార్యవర్గ సభ్యులు తోటపల్లి శ్రీనివాస్, పసునూటి రాజేందర్, నగునూరి రాజేశం, పైతరి సురేష్, బస్తీ పెద్దమనుషులు కొల్లూరి గోపాల్, నడిగొట్టు పోశం,సూరి శంకర్, కంచర్ల సారయ్య, పోలంపల్లి సారయ్య, గుండ్రాతి నారాయణ, కాసర్ల సురేష్, పైండ్ల భిక్షపతి తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రజక సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని రజకుల హక్కుల కోసం కృషి చేస్తామని అన్నారు.

# ఇల్లందకుంట మండలం సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బాత్రూముల ప్రారంభం

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట డిసెంబర్ 29**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ప్రవాస తెలంగాణవాసుల సహకారంతో నూతనంగా నిర్మించిన బాత్రూములను ఘనంగా ప్రారంభించారు. మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ సౌజన్యంతో సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో ఈ బాత్రూముల నిర్మాణం చేపట్టారు.

ఈ బాత్రూములను కటంగూరి అంజలిదేవి, రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్యామల కుమార్, మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్‌లు అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత దృష్ట్యా బాత్రూముల నిర్మాణం చాలా కీలకమని తెలిపారు. విద్యార్థులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువులో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధి



కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తామని తెలిపారు.

అలాగే ఈ బాత్రూముల నిర్మాణ పనులను ఎంతో శ్రద్ధతో దగ్గరుండి పర్యవేక్షించి పూర్తి చేయించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారం వల్లే ఈ పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యాయని పేర్కొన్నారు.

గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే గ్రామాభివృద్ధికి పునాదని అన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు మెరుగుపడితే చదువుపై ఆసక్తి పెరుగుతుందని, డ్రాప్ అవుట్లు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు చదువులో ముందుకు సాగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని



ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కటంగూరి విక్రాంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్నా స్వగ్రామం అభివృద్ధిని మర్చిపోకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న విధానం ఆదర్శప్రాయమని వారు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో బొమ్మెడి తిరుపతి, చింటూ, రాజయ్య, రేణుకుంట్ల రాములు, ఎజ్జు శ్రీను, కార్యదర్శి శ్రీనివాస్, గొట్టే శేఖర్ తదితర గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మొత్తంగా సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన ఈ కార్యక్రమం విద్యార్థుల సౌకర్యాల పెంపుకు, ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడే ఆదర్శ కార్యక్రమంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల సేవలు గొప్పవి

**తెలుగు వెలుగు - భీమదేవరపల్లి:**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందిని సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల సేవలు గొప్ప వన్నారు. గ్రామ స్వచ్ఛత, అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలయ్య, కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదయ్య, శ్రీనివాసరెడ్డి, లలిత, అశోక్, వెంకటేశ్వర్లు, శ్యామ్, విజయ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ లో స్మశాన వాటిక నిర్మించండి.కాకతీయ కెనాల్ రహదారి అభివృద్ధి కోసం చర్యలు చేపట్టండి.

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 29**

జిల్లా కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ ఈ , ఈ .ఈ , మానకొండూరు ఎమ్మెల్యే కు శ్రీ వెంకటేశ్వర కాలనీ బాధ్యులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్ చంద్ర ల వినతి.ప్రజావాణిలో ఫిర్యాదు.

కరీంనగర్ నగర పాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ ఏర్పడి దాదాపు 30 సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇక్కడి ప్రాంతంలో చనిపోయిన వ్యక్తుల అంతిమ దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక లేని దయనీయ పరిస్థితి ఉందని, వెంటనే స్మశాన వాటిక నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజున శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిందం నరసయ్య, బొంతల కళ్యాణ్



చంద్ర లు ప్రజా వాణి లో ఫిర్యాదు చేశారు. అలాగే మున్సిపల్ కమిషనర్, ఎస్సారెస్పీ ఎస్ ఈ , ఈ.ఈ, మానకొండూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించారు.ముఖ్యంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ లో ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు చేపట్టడానికి స్మశాన వాటిక విషయంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని , సమస్య పరిష్కారం కోసం 10 సంవత్సరాల గా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొర పెట్టుకొని, అనేక విజ్ఞప్తులు చేసిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 ఏళ్లుగా తమ కాలనీలో చనిపోయిన వారి దహన సంస్కారాలను ఏరియాకు సమీపంలో ఉండే ఎల్ఎండి కాకతీయ కాలువ ఒడ్డున నిర్వహిస్తున్నామనీ, ముఖ్యంగా స్మశాన వాటికగా తాము ఉపయోగిస్తున్న ఇక్కడి ప్రాంతానికి నేటికీ సరైన వసతులు, సదుపాయాలు లేని కారణంగా అంతిమ దహన సంస్కారాలు చేపట్టే విషయంలో చనిపోయిన వ్యక్తుల బాధిత కుటుంబాలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు.తమ శ్మశాన వాటికకు సమీపంలోనే కాకతీయ కాల్వ ఒడ్డు పక్కనే ఇతర మతాల కు సంబంధించిన స్మశానవాటికలు, ఈద్గా కూడా ఉన్నాయని పేర్కొన్నారు.దహన సంస్కారాల కోసం తాము కాలనీ ప్రజలు కాకతీయ కాలువ ఒడ్డున వినియోగిస్తున్న స్థలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి , అవసరమైనసదుపాయాలు కల్పించాలని, స్మశాన వాటిక కు అవసరమైనంత స్థలాన్ని కేటాయించాలని వారు ఈ సందర్భంగా కోరారు. అలాగే కాల్వ పరిసర ప్రాంతాలలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు, స్థానికంగా నివాసముండే ప్రజలకు , మూడు మతాల ( హిందూ , ముస్లిం, క్రిస్టియన్స్ ) ల అంతిమ దహన సంస్కారాల కు వినియోగిస్తున్న కాకతీయ కాలవ కట్ట రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకొని , కట్ట పరిసర ప్రాంతాల్లో చెత్త చెదారం వేయకుండా చర్యలు తీసుకోగలరని ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి వల్ల పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది

- హెల్ప్ డెస్క్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తుస్తున్నాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 29**



ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరంగా మారిందని అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారిని ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సోమవారం చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక అయ్యిందని గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మందిని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని ఇప్పటికి దాదాపు ఐదు వందలకు పైగా కుటుంబాలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఇదేవిధంగా రాబోయే రోజుల్లో కూడా సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో లేదా సుడా కార్యాలయంలో బాధితులు సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.చెక్కులు పొందిన వారు పాకాల జ్యోతి,వరాల స్వామి,మహమ్మద్ యాకుబ్, జేరిపోతుల నర్సింగం,లింగంపల్లి పుణ్యవతి,మహమ్మద్ షెఫీ,చర్ల రజిత,దారం స్రవంతి,షైరిన్,ఐలయ్య,సుధాకర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి,శబానా మహమ్మద్,సయ్యద్ ఖలీల్,మాసూమ్ ఖాన్, ముల్కలా యోనా,జాఫర్,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఎందుకు వెల్లారో..ఆయన నే అడగండి

**హైదరాబాద్,డిసెంబర్29 తెలుగు వెలుగు**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ నుంచి ఎందుకు వెళ్లిపోయారో తెలీదని.. ఈ ప్రశ్న ఆయననే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులకు సీఎం ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నుంచి కేసీఆర్ వెళ్లిపోవడంపై ముఖ్యమంత్రిని జర్నలిస్టులు ప్రశ్నించారు. అలాగే ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో ఏం మాట్లాడారని వారు అడిగారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. కేసీఆర్, తాను మాట్లాడుకున్నది మీకెందుకు చెబుతామని చమత్కరిస్తూ సమాధానం ఇచ్చారు. అంతేకాకుండా అసెంబ్లీకి వచ్చిన వెంటనే కేవలం 5 నిమిషాల్లోనే కేసీఆర్ ఎందుకు వెళ్లిపోయారో ఆయన్నే అడగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఇక.. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అసెంబ్లీలో తమ స్టాటజీపై నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. మరికాసేపట్లో బీఏసీ సమావేశం జరుగనుంది. అసెంబ్లీ పనిదినాలను బీఏసీ ఖరారు చేయనుంది.

# అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోసిన మాజీ ఎమ్మెల్యే

**సంగారెడ్డి జిల్లా/రాయికోడ్ మండలం/తెలుగు వెలుగు /డిసెంబర్ 29.**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ గ్రామానికి చెందిన మొగసరి సంగమేశ్వర్ పాటిల్ (వీరభద్రేశ్వర ఆలయ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు) అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం మ ృతి చెందిన విషయం తెలుసుకున్న అందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటిక్రాంతికిరణ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి,మఠం భిక్షపతి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొని పాడేమోశారు.

## మరణించిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన: మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం డిసెంబర్ 29**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామ వాస్తవ్యులు మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ బాధినేని రాజేందర్ తండ్రి ఇటీవల మరణించిగా రాజేందర్ ను ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర రావు అనంతరం గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రముఖ పాత్రికేయ విలేకరి సందవేణి ప్రభాకర్ మాత ృమూర్తి ఇటీవల కాలంలో మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, తదనంతరం పెగడపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాత ృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మ ృతిచెందగా రాములు గౌడ్ స్వగ్రామం నంచర్ల గ్రామం కు వెళ్లి రాములు గౌడ్ ను ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాజీ గ్రంథాలయ చైర్మన్, కటారి చంద్రశేఖర్ రావు ఈ పరామర్శలు కటారి చంద్రశేఖర రావు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం

**ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు డిసెంబర్ 29**



మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఝరాసంగం మండలం, నర్సాపూర్ గ్రామంలో గొర్రెలు మేకల నట్టల నివారణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బొప్పాన్ పల్లి గ్రామ సర్పంచ్ అమ ృత్ ముఖ్య అతిథిగా హాజరై, పశుపాలక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశు వుల ఆరోగ్యం మెరుగుపడితేనే గ్రామీణ ఆర్థికాభివ ృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అదే విధంగా, గొర్రెలు మేకల నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముంగి అమ ృత హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బోపనపల్లి గ్రామంలో మొత్తం 233 మేకలకునట్టల నివారణ మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. పి. హర్షవర్ధన్ రెడ్డి (వెటర్నరీ డాక్టర్) తో పాటు మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది అయిన ఎం. శివకుమార్, రాములు మరియు క ృష? పాల్గొని, ప్రభాకర్, సంగమేశ్ కాంతయ్య, నట్టల నివారణ కార్యక్రమం వల్ల పశువుల ఆరోగ్యం మెరుగుపడడం, ఉత్పాదకత పెరగడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని పశుపాలక రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, మండల పశుసంవర్ధక శాఖకు క ృతజ్ఞతలు తెలిపారు.

# వంజరపల్లి గ్రామంలో సర్పంచ్, మూడు వార్డులకు ఎన్నికలు నిర్వహించాలి

**తెలుగు వెలుగు : వరంగల్**



సంగెం మండలం వంజరపల్లి గ్రామంలో సర్పంచ్‌తో పాటు మూడు వార్డులకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని గ్రామస్తులు వరంగల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ, వంజరపల్లి గ్రామ పంచాయతీలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేకపోయినా సర్పంచ్ పదవి మరియు మూడు వార్డులను ఎస్టీకి రిజర్వు చేయడం వల్ల ఎన్నికలు జరగలేదన్నారు. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే తప్పిదం పునరావ ృతమై, ఐదు సంవత్సరాల పాటు ఆ వార్డులకు ప్రజాప్రతినిధిత్వం లేకుండా పోయిందని తెలిపారు. అప్పట్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఈసారి కూడా అదే విధంగా సర్పంచ్ మరియు మూడు వార్డులను ఎస్టీలకు రిజర్వు చేయడం తప్పిదమని పేర్కొంటూ, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అలాగే వంజరపల్లి గ్రామంలో సర్పంచ్ మరియు మూడు వార్డులకు తక్షణమే ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొన్నాల ప్రతాప్, సిర్ల రవీందర్, నల్ల శ్రీనివాస్, కౌడగాని సాంబశివరావు, రాజు రాజేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు

**- సొంత ఊరికి కొంతైనా మేలు చేయాలని ఉద్దేశం**
**- చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి.**

**మోమినిపేట/తెలుగు వెలుగు /డిసెంబర్ 29.**

సొంత ఊరికి కొంతైనా మేలు చేయాలని ఉద్దేశంతో చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి తన సొంత గ్రామమైన బూరుగుపల్లి గ్రామంలోని పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు, షూలు, అంగన్వాడి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు చేయూతను అందిస్తే ఉన్నత స్థాయికి ఎదిగే ప్రతిభ నో వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా, కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగవచ్చు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చదివి నేను ఉన్నత స్థాయికి ఎదిగానన్నారు. విద్యార్థులు చిన్నప్పటినుండి చదువుపై ద ృష్టి సారించి లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేవరకు విశ్రమించకూడదన్నారు. నేటి సమాజంలో చదువు ద్వారానే గౌరవము గుర్తింపు లభిస్తుందని, అలాగే



తల్లిదండ్రులకు సొంత ఊరుకు వేరే ప్రతిష్టలు లభిస్తాయన్నారు. నేటి గ్రామీణ ప్రాంతాల్లో యువత మత్తు పదార్థాలకు బానిస లు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై ద ృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలోని,విద్యార్థుల చదువు విషయంలో తమ యొక్క సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏసిపి మధుసూదన్ రెడ్డి మన గ్రామ విద్యార్థుల పైన ఇంతటి సహాయ సహకారాలు అందించడం పట్ల గ్రామస్తులు తల్లిదండ్రులు, సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివ ృద్ధి తో పాటు, విద్యార్థుల చదువు కోసం చేతనందిస్తున్న ఏసీబీ సేవలు నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభు, ప్రధానోపాధ్యాయులు వీరేశం, ఉపాధ్యాయురాలు, ప్రమీల,పంచాయతీ కార్యదర్శి స్వప్న గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే సీఎం చంద్రబాబు లక్ష్యం ఉమ్మడి క ృషా? జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 ప్రారంభోత్సవం ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరు

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ**

రాష్ట్రంలో క్రీడాకారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడి ఉమ్మడి క ృషా జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 ప్రారంభోత్సవం ముఖ్యఅతిథులుగా ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరు విజయవాడ ఆంధ్రప్రదేశ్ ను క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క ృషి చేస్తున్నారని ఆ కార్యక్రమంలో క్రీడాకారులు కూడా భాగస్వామ్యం కావాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పిలుపునిచ్చారు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీల్ లో డిసెంబర్ 29 నుంచి డిసెంబర్ 30 వరకు జరిగే ఉమ్మడి క ృషా? జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ 2025-26 ను ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపీ



కేశినేని శివనాథ్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ క్రీడాజ్యోతి వెలిగించి ఈ పోటీలను ప్రారంభించారు అనంతరం శాంతి కపోతాలను గాల్లోకి ఎగరవేశారు ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఉమ్మడి క ృషా? జిల్లాల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్ రీజనల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు నగరంలో ఎక్కడ క్రీడాపోటీలు జరిగిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి ప్రోత్సహించటమే కాకుండా అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నామన్నారు సీఎం చంద్రబాబు విద్యార్థులు ఎడ్యుకేషన్ తో పాటు క్రీడాల్లో కూడా రాణించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు విజయవాడకు చెందిన క్రీడాకారులు క్రీడల్లో బాగా రాణిస్తున్నారని కొనియాడారు విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ టోర్నీలో మహిళల సింగిల్స్ విభాగంలో నగరానికి చెందిన సూర్య చరిష్మా విజయం సాధించి యువ క్రీడాకారులకు స్ఫూర్తి అందించిందన్నారు సీఎం చంద్రబాబు నాయుడు క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశ్యంతోనే నగదు బహుమతులను భారీ పెంచటం జరిగిందన్నారు ఎన్టీఆర్ జిల్లాలో ని ప్రభుత్వ పాఠశాలల్లోని మైదానాలు తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా అభివ ృద్ధి చేయటం జరిగిందని తెలిపారుఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందు వుంటారన్నారు క్రీడలకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తారని తెలిపారు రాష్ట్రంలోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని స్పష్టం చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి సీఎంగా చంద్రబాబు నాయుడు వున్నప్పుడు హైదరాబాద్ లో ఏషియన్ అఫ్రో గేమ్స్ నిర్వహించి తెలుగు వారికి అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించే సత్తా వుందని నిరూపించాడన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ.యు.రీజన్ ) జి.వి.రామచంద్రరావు పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.విజయసారథి డిపార్టెంట్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి లతో పాటు హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ డైరెక్టర్స్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద ృష్టి... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**- రూ.40 లక్షల వ్యయంతో నాలుగు పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య,TGIIC చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి,**
**- 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం**

**సంగారెడ్డి, జిల్లా /తెలుగు వెలుగు /డిసెంబర్ 29:/కే**

సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణకు గాను రూ.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నాలుగు



పారిశుద్ధ్య వాహనాలను (ట్రాక్టర్లు) మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంగారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వారి పని మరింత సులభంగా, వేగంగా సాగేందుకు ఆధునిక వాహనాలనుఅందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా చెత్త సేకరణ, తరలింపు పనులు మరింత సమర్థవంతంగా జరుగుతాయన్నారు. అదేవిధంగా, సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ, ఆ బీమా పాలసీలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను %ట+××జ% చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సంబంధిత సిబ్బందికి పంపిణీ చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను ద ృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదవశాత్తు తాత్కాలిక వైకల్యం, శాశ్వత వైకల్యం కలిగిన లేదా మరణించిన సందరా ్లో ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా బాధితుడు లేదా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. ఈ ప్రమాద బీమా సౌకర్యం ద్వారా సిబ్బందికి భద్రతా భావం పెరుగుతుందని, వారి కుటుంబాలకు కూడా భరోసా కలుగుతుందని నిర్మలా జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. పారిశు ధ్య సిబ్బంది ఆరోగ్యం, భద్రత పట్ల ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పరామర్శించిన డిసిసి అధ్యక్షులు నందయ్య

**తెలుగు వెలుగు జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం డిసెంబర్ 29**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తల్లి మల్లమ్మ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మ ృతి చెందగా సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య బుర్ర రాములు గౌడ్ స్వగ్రామం నంచర్లకు వెళ్లే రాములు గౌడ్ ను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ పరామర్శలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, రాఘవపట్నం సర్పంచ్ కాసారపు అరవింద్ రాజారాం పల్లి సర్పంచ్ రమేష్ నాయక్ గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి నంచర్ల ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి అడుపపల్లి ఉప సర్పంచ్ నారాయణ పెగడపల్లి ఉపసర్పంచ్ బత్తుల ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంటాల విషు? బుర్ర తిరుపతి గౌడ్ అనిల్ గౌడ్ సూరా అంజి వంశీధర్ రావు మిట్టపల్లి రాజేందర్



మంద శ్రీనివాస్ మిట్టపల్లి రమణారెడ్డి దేవి కొండ సర్పంచ్ నామ సురేందర్రావు గొల్లపల్లి మార్కెట్ కమిటీ డివో సురేందర్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మండలంలోని అల్లాదుర్గం మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు సంబంధించి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**– పేదలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలు ఒక్కొకటిగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం డిసెంబర్ 29**

ఈరోజు ఆందోల్ నియోజకవర్గం లోని అల్లాదుర్గం మండల కేంద్రము లోని అన్ని గ్రామాలకు సంబందించి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేయనటువంటి పథకాలను అదు తేంగా ప్రజలలోకి తీసుకెళ్తున్న మన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో మన రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఈరోజు మన వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు 45 మందికి చెందిన చెక్కులుపంపిణీ



చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, తాసిల్దార్ మల్లయ్య ,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ ,సర్పంచ్లు, శ్రీనివాస్ రెడ్డి , శశి రెడ్డి,గోపాల్ రెడ్డి, సౌమ్య సురేష్ , హరిక ృష? , కవిత విఠల్, రమ్య బుంరెడ్డి, శంకర్ నాయక్, మాన్య నాయక్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ , చెన్నప్ప, శేఖర్ పటేల్, రాములు , ప్రభు,శ్రీనివాస్,నాగరాజు,

సాయిలు ,సత్యనారాయణ , దత్తు రెడ్డి, బలరాజ్,సదానందం శ్రీను, శ్రీకాంత్, శ్రీశైలం అంజయ్య, రవి ,సురేష్ ,పాపయ్య, రంజిత్ , నర్సింలు ,సాయిలు , పాషా ,సుధాకర్,తాసిల్దార్ గారి సిబ్బంది,%=×%, సీనియర్ అసిస్టెంట్, సాయిలు ,నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ‘50 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు’

**సంగారెడ్డి జిల్లా/కోహిర్/తెలుగు వెలుగు /డిసెంబర్ 29. అనిల్ కుమార్ జహీరాబాద్ ఇన్చార్జి రిపోర్టర్**



కోహీర్ పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1974-75 టెన్త్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. 50 ఏళ్ల తర్వాత కలిసిన వీరంతా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అప్పటి గురువులు, విద్యాభ్యాసం ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ %టా%ూ% ప్రభాకర్ రావు, నరేంద్ర చారి, కాలేజ్ %వీణ% సుభాష్ రెడ్డి పాల్గొన్నారు.

# ‘ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.52 వేలు’

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగు /డిసెంబర్ 29.**



సంగారెడ్డి జిల్లాలోని 443 అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి తెలిపారు. గ్రామాల్లో 428, పట్టణాల్లో 10, గ్రేటర్ 5 చోట్ల మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి కేంద్రం వాటా రూ.36,400, రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 15,600 కేటాయించినట్లు వెల్లడించారు..

# ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి: సంగారెడ్డి కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగు /డిసెంబర్ 29.**



ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్కు విన్నవించారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిఆర్ఎ పద్మజ రాణి పాల్గొని వినతులు స్వీకరించారు.

# కాకతీయ యూనివర్సిటీపై జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్

**మానసిక వేధింపుల ఫిర్యాదుపై న్యూఢిల్లీ నుంచి నోటీసులు**

**తెలుగు వెలుగు : హన్మకొండ**



హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్లో లెక్చరర్గా పనిచేస్తున్న డా. పోరిక రమేష్ చేసిన ఫిర్యాదుపై జాతీయ అనుసూచిత గిరిజన కమిషన్ (ఎన్సిఎస్టి), న్యూఢిల్లీ తీవ్రంగా స్పందించింది. విధుల నిర్వహణలో భాగంగా తనపై మానసిక వేధింపులు జరిగాయని డా. రమేష్ చేసిన ఆరోపణలను పరిశీలించిన కమిషన్, ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని నిర?యించింది. ఈ నేపథ్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్కు సీరియస్ నోటీసులు జారీ చేసింది. ఫిర్యాదులో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తాళ్లపెల్లి మనోహర్, అలాగే డా. ఆర్. విజయలత, డా. ఆకుల శ్రీనివాస్, బండి వేణు, వేణుమాధవ్ తదితరులు తనపై మానసిక వేధింపులకు పాల్పడ్డారని డా. రమేష్ పేర్కొన్నారు. ఈ అంశంపై జాతీయ ఎస్టీ కమిషన్ గౌరవ సభ్యులు ప్రత్యక్ష విచారణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంబంధిత అధికారులు, పక్షాలు విచారణకు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. విచారణకు హాజరుకాకపోతే రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఏ ప్రకారం కమిషన్కు ఉన్న అధికారాలను వినియోగిస్తామని స్పష్టం చేశారు. ఈ పరిణామం కాకతీయ విశ్వవిద్యాలయంలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఎస్టీ వర్గాలకు చెందిన ఉద్యోగులపై జరుగుతున్న వివక్ష, మానసిక వేధింపుల అంశాలపై జాతీయ స్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ ఘటన స్పష్టంగా సూచిస్తోంది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ నునావత్ జవహర్లాల్ నాయక్, ఎల్హెచ్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య శ్రావణ్ కుమార్, బంజారా వెలేర్ అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రటరీ భానోత్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ ను రెవిన్యూ డివిజన్ చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

**– తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో**
**– శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**తెలుగు వెలుగు పెబ్బేర్ డిసెంబర్ 29**



వనపర్తి మండలం నాగవరం, రాజనగరం గ్రామ శివారులలోని రెవిన్యూ భూములకు సంబంధించిన కొన్ని సర్వేనెంబర్లు పొరపాటున దేవాదాయ భూములుగా నమోదై ఉన్నాయి వాటిపై దేవాదాయ రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్త సమావేశ నిర్వహించి సమస్య పరిష్కరించాలని కోరారు.వనపర్తి బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సమస్య సైతం ఈ రెండు శాఖల మధ్యనే నెలకొని ఉంది దాన్ని కూడా వెంటనే పరిష్కరించాలని కోరారు.ఖాన్ చెరువు నిర్మాణానికి సంబంధించిన 600 మీటర్ల పొడవు కాలువ నిర్మాణం సైతం ఫారెస్ట్ క్లియరెన్స్ కోసం ఆగి ఉందని వెంటనే దానిపై ద ృష్టి సారించి క్లియర్ చేయించారని ఆయన కోరారు.ఆముదాల బండ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల సమస్య, పంచాయతీరాజ్ శాఖ రోడ్ల నిర్మాణం, రెన్యువల్ సమస్యల పరిష్కారం గురించి పెబ్బేరు మండల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, పెబ్బేరు సంత కు సంబంధించిన ఫైల్స్ ప్రభుత్వం వద్ద ఉన్నాయని వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.వనపర్తి పట్టణ అభివ ృద్ధిని ద ృష్టిలో ఉంచుకొని పట్టణానికి 50 కోట్ల రూపాయలను మంజూరు చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.గొల్లపల్లి రిజర్వాయర్ మరియు బుద్దారం స్టేజ్ 2 రిజర్వాయర్ దాంతోపాటు ఖిల్లా ఘనపురంలోని గణప సముద్రం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు పొల్గొని రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు.సమావేశం ఏదైనా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లడమే మేఘన్న లక్ష్యం.

# సైకిల్ వాకర్స్ అసోసియేషన్కు బెస్ట్ క్లబ్ అవార్డు

**– పులివెంట్ల అనంత్కు బెస్ట్ కార్యదర్శి గౌరవం**

**తెలుగు వెలుగు : హన్మకొండ**



హనుమకొండ జిల్లా బాలసముద్రంలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో జిల్లా కానారేన్స్? అవార్డ్స్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ జిల్లా 303 గవర్నర్ కూరాకుల భారతి అధ్యక్షత వహించారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల నుంచి వాకర్ సభ్యులు, వివిధ క్లబ్బుల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా వాకర్ ఇంటర్నేషనల్ పూర్వ ఉపాధ్యక్షులు జంగ గోపాల్ రెడ్డి పాల్గొని, గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందరరేగా సైకిల్ వాకర్స్ అసోసియేషన్ వరంగల్ జనవరి 2025 నుంచి డిసెంబర్ 2025 వరకు చేపట్టిన కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రశంసించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన, వాయు%--%శబ్ద%--%జల కాలుష్య నియంత్రణ, హరితహారం విస్తరణ వంటి కార్యక్రమాలు, అలాగే ఆరోగ్య పరిరక్షణలో నడక, సైక్లింగ్, యోగ, స్విమ్మింగ్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు సైకిల్ వాకర్స్ అసోసియేషన్ను బెస్ట్ క్లబ్గా ఎంపిక చేశారు. అదేవిధంగా సంఘ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించిన పులివెంట్ల అనంత్ను బెస్ట్ కార్యదర్శిగా గుర్తించి ఘనంగా సత్కరించారు. ఈ అవార్డుల సందరరేగా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సంఘ సభ్యులు, వాకర్ లీడర్లు అనంత్ను అభినందించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్

**ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు డిసెంబర్ 28**



రైకోడ్ గ్రామానికి చెందిన యూసుఫ్ కుమారుని యొక్క వివాహ వేడుకల్లో పాల్గొన్న ఝరాసంఘం మండలం బొప్పన్ పల్లి గ్రామ సర్పంచ్ అమ ృత్ పాల్గొని శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు మాజీ సర్పంచ్ బాలయ్య వార్డ్ మెంబర్ శిరోమణి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రఘు, నవీన్ రాజు,మధు,సిమన్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఉద్యోగుల చిరకాల స్వప్నం సాకారం

**ఆర్జిత సెలవుల నగదు మార్పిడికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ సర్కార్ జీవో**

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగు /డిసెంబర్ 29.**


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
HEALTH, MEDICAL & FAMILY WELFARE (C2) DEPARTMENT
G.O.Ms.No.230 Dated: 29.12.2025
ORDER:
(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)
Dr. CHRISTINA Z. CHONGTHU
SECRETARY TO GOVERNMENT
// FORWARDED :: BY ORDER //
SECTION OFFICER

లిమాట నిలబెట్టుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఉద్యోగుల ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. వారు కోరుతున్నట్టుగా ‘ఆర్జిత సెలవుల నగదు మార్పిడి కి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో, నిమ్స్ ఉద్యోగులకు ఈ వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు (జీవో నం. 230) జారీ చేసింది.ఎయిమ్స్ పే స్కేల్స్ పొందుతున్న నిమ్స్ రెగ్యులర్ ఉద్యోగులకు ఇప్పటి వరకు ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం లేదు. దీనిపై ఉద్యోగ సంఘాలు ఎప్పటి నుంచో ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళుతున్నాయి. ఇటీవల హాస్పిటల్ నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రికి తమ సమస్యను విన్నవించారు. ఈ సమస్యపై సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, అధికారులతో చర్చించి తగు ఆదేశాలు జారీ చేశారు.తాజా ఉత్తర్వుల ప్రకారం.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తున్న ‘తెలంగాణ లీవ్ రూల్స్-1933’ నిబంధనల ప్రకారమే, ఇకపై నిమ్స్ ఉద్యోగులు కూడా తమ ఆర్జిత సెలవులను సరెండర్ చేసి నగదు పొందవచ్చు. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు సోమవారం జీవో విడుదల చేశారు.

**ఉద్యోగుల హర్షం:**

తమ కష్టాన్ని గుర్తించి, చిరకాల కాంక్షను నెరవేర్చినందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి నిమ్స్ ఉద్యోగ వర్గాలు క ృతజ్ఞతలు తెలిపాయి. ఈ నిర?యం వల్ల వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరనుందని వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగ విరమణలో పాల్గొన్న చింత సాయినాథ్

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగు /డిసెంబర్ 29.**




ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగిని గౌరవిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. సదాశివాపేట పట్టణంలోని బసవ సేవా సదన్, %=వీనూ% ఎదురుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీంద్రనాథ్ ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. ..కార్యక్రమంలో చింత సాయినాథ్ పాల్గొని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆర్. రవీంద్రనాథ్ సన్మానించారు. ..ఈ సందరరేగా ఆయన ఉద్యోగ సేవలను ప్రశంసిస్తూ, ఆయన చేసిన క ృషి అభినందనీయమని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని , భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని సాయినాథ్ ఆకాంక్షించారు.

# మాతా అసోసియేషన్ సౌజన్యంతో సిరిసేడు పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలు

**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 29**



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మిన్నెసోటా ఏరియా తెలంగాణ అసోసియేషన్ (మాతా) సౌజన్యంతో విద్యార్థుల సౌకర్యార్థం రూ.2 లక్షల వ్యయంతో నిర్మించిన బాత్రూములను కటంగురి అంజలిదేవి, రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్యామల కుమార్, మండల విద్యాధికారి రాములు నాయక్ ప్రారంభించారు.ఈ సందరరేగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, భవిష్యత్తులో పాఠశాల అభివ ృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలకు మాతా అసోసియేషన్ సహకారం అందిస్తుందని తెలిపారు.మాతా సహకారంతో నిర్మించిన విద్యార్థుల బాత్రూమ్ పనులను ఎంతో శ్రద్ధతో పర్యవేక్షించి పూర్తి చేయించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వంగ రామక ృష?లకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాతా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కటంగూరి విక్రాంత్ రెడ్డికి క ృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే గ్రామస్థులు బొమ్మెడి తిరుపతి, చింటూ, రాజయ్య, రేణుకుంట్ల రాములు, ఎజ్జు శ్రీను, కార్యదర్శి శ్రీనివాస్, గొట్టే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456